తెలుగు దినపత్రిక
https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

Published From: Medchal-Malkajgiri | సంపుటి: 5 సంచిక: 85 పేజీలు: 08 | మంగళవారం 17-3- 2026 వెల: 3 రూ/.

D NEWS

ఏమిటీ అర్ధరాత్రి

## బదిలీలు.?

- కేంద్ర ఎన్నికల సంఘంపై మమత ఆగ్రహం

2లో..





# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

- ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన
- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు
- హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు
- రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం
- ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక
- తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా

**హైదరాబాద్,:** ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని

2లో..

## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్

- అధ్యక్షుడు వాడే విమానం పేల్చివేత



**టెహ్రాన్** ఇరాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్రయంలో ఇరాన్ అగ్ర నాయకత్వం ఉపయోగించే ఒక కీలక విమానాన్ని ధ్వంసం,

2లో..

## 36 ఏళ్ల నాటి రూ.500 లంచం కేసులో

- కానిస్టేబుల్‌కు శిక్ష తగ్గింపు



**న్యూఢిల్లీ** 36 సంవత్సరాల క్రితం రూ.500 లంచం తీసుకున్న కేసులో ఒక కానిస్టేబుల్‌కు ట్రయల్ కోర్టు 2 సంవత్సరాల జైలు శిక్ష విధించగా, తాజాగా సుప్రీంకోర్టు ఆ శిక్షను ఏడాదికి తగ్గించింది. ఉత్తరాఖండ్‌కు చెందిన ఒక ఎక్సైజ్

2లో..

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

- లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సీఎం, మంత్రులు



**హైదరాబాద్,:** శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళు లర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు.

తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

- ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం



**హైదరాబాద్** హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. సోమవారం సాయంత్రం భాగ్యనగరంలో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో పలు ప్రాంతాలు

2లో..

## ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

### గన్‌పార్క్ వద్ద అమరులకు కెటీఆర్ తదితరుల నివాళి

**హైదరాబాద్:** ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఠంచనుగా పడేదని గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాసనసభ

2లో..




## జగిత్యాలలో రాజకీయ ప్రకంపనలు!

- 40 ఏళ్ల కాంగ్రెస్ బంధానికి జీవన్ రెడ్డి గుడ్‌బై?
- కారు ఎక్కనున్న సీనియర్ నేత!



**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత సీనియర్ నేతగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చెరగని ముద్రవేసుకున్న మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా నిలిచిన ఆయన, ఇప్పుడు ఆ పార్టీకి చేయి ఇచ్చి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఈ పరిణామం జగిత్యాల జిల్లాలోనే కాకుండా ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. టీ. జీవన్ రెడ్డి అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే జీవన్ రెడ్డి అనే రీతిలో జగిత్యాల నియోజకవర్గంలో రాజకీయం సాగింది. అయితే, గత కొంత కాలంగా పార్టీ అంతర్గత పరిణామాలు ఆయనను తీవ్రంగా కలిచి వేస్తున్నాయి. ముఖ్యంగా రెండేళ్ల క్రితం బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ప్రస్తుత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో జీవన్ రెడ్డికి పొసగడం లేదు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జెండా మోసిన తనకు కాకుండా, పక్క పార్టీ నుంచి వచ్చిన వారికి అధిష్ఠానం ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సమయంలో టికెట్ల కేటాయింపు నుంచి చైర్‌పర్సన్ పదవి వరకు అన్ని నిర్ణయాల్లోనూ సంజయ్ కుమార్ వర్గానికి పెద్ద పీట వేశారని, దీని వల్ల జీవన్ రెడ్డికి పార్టీలో ప్రాధాన్య తగ్గుతూ వచ్చిందని ఆయన అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తను కాదని సంజయ్ కుమార్‌కు నియోజకవర్గ పగ్గాలు

2లో..

## చిట్‌చాట్‌లు మానివేయండి

- సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం క్లాస్



**హైదరాబాద్** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నారు. పలువురి తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో, బయట అనవసర విషయాలు మాట్లాడవద్దని సూచించారు. సభకు అన్ని విధాలుగా ప్రిపేర్ అయి రావాలని అన్నారు. బయట చిట్‌చాట్‌లు మానివేయాలని అన్నారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలోని సమస్యలను చెప్పుకోవడానికి మంత్రులు వారికి సమయం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యేలు చెప్పే సమస్యలకు స్పందించాలని అన్నారు. ఇక నుంచి తాను కూడా ఎమ్మెల్యేలకు సమయం ఇస్తానని ముఖ్యమంత్రి అన్నారు. సభలో ప్రతిపక్షాల ప్రతి అంశానికి కౌంటర్ ఇవ్వాలని సూచించారు. ఇప్పటి సీఎల్పీ సమావేశానికి ఆరుగురు సభ్యులు రాలేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే మాత్రం మినహాయించవచ్చని పేర్కొన్నారు.

2లో..

రాయ్‌పూర్ - విశాఖపట్నం

## భూ కుంభకోణం

- రూ.23 కోట్లు అటాచ్ చేసిన ఈడీ

**అమరావతి** భారత్‌మాల పరియోజన కింద చేపట్టిన రాయ్‌పూర్–విశాఖపట్నం జాతీయ రహదారి నిర్మాణంలో జరిగిన భారీ భూసేకరణ కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక చర్యలు తీసుకుంది. ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న రూ.23.35 కోట్ల విలువైన చర, స్థిరాస్తులను అటాచ్ చేసినట్లు సోమవారం ప్రకటించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) నిబంధనల కింద ఈ చర్యలు తీసుకున్నట్లు ఈడీ అధికారులు

2లో..

## భారత్‌కు భారీ ఊరట

- ముంద్రా పోర్టుకు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్ 'శివాలిక్'

**గాంధీ నగర్** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, భారత్‌కు ఇంధన సరఫరా విషయంలో భారీ ఊరట లభించింది. ఖతార్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ)తో బయలుదేరిన 'శివాలిక్' అనే భారత నౌక, అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిని దాటి సోమవారం సాయంత్రం 5 గంటలకు గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. ఈ నౌకలో సుమారు 45,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది.

2లో..



# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించి నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. శ్రమించేతత్వం గల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం. 23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి.

ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తొలుత గవర్నర్ అసెంబ్లీకి చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు స్వాగతం పలికారు. అయితే శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు . బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్

పలు సైనిక స్థావరాలను చేసినట్లు సోమవారం ప్రకటించింది. ఈ దాడితో ఇరాన్, దాని మిత్రపక్షాల మధ్య సమన్వయం దెబ్బతింటుందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని పరిమితం చేయడమే లక్ష్యంగా ఈ దాడి జరిపినట్లు తెలిపింది. ఐడీఎఫ్ ప్రకటన ప్రకారం, ధ్వంసమైన విమానం ఎయిర్‌బస్ ఏ340. దీనిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, గతంలో సుప్రీం లీడర్ అలీ ఖమేనీ వంటి అగ్ర నాయకులు దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ఉపయోగించేవారు. టెహ్రాన్‌లోని ఈ విమానాశ్రయంలో దేశీయ విమానాలతో పాటు ఇరాన్ వైమానిక దళానికి చెందిన సైనిక స్థావరాలు కూడా ఉన్నాయి. ఇదే సమయంలో టెహ్రాన్, షిరాజ్, తబ్రిజ్ వంటి ఇతర నగరాల్లోని మౌలిక సదుపాయాలపై కూడా దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. మరోవైపు, హార్ముజ్ జలసంధిని తెరిచి ఉంచే విషయంలో అమెరికాకు మిత్రదేశాలు సాయం చేయకపోతే నాటో భవిష్యత్తు 'చాలా దారుణంగా' ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం, ఆదివారం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. హార్ముజ్ జలసంధి ద్వారా యూరప్ దేశాలు ఎక్కువగా లబ్ధి పొందుతున్నాయని, కాబట్టి అక్కడి భద్రతకు వాళ్లు కూడా బాధ్యత వహించాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ విషయంలో అమెరికా గతంలో యూరప్‌కు సాయం చేసిందని, ఇప్పుడు వారు తమకు సాయం చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన వాదించారు.

## 36 ఏళ్ల నాటి రూ.500 లంచం కేసులో

కానిస్టేబుల్ 1990లో రూ.500 లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఉదమ్ సింగ్ నగర్ జిల్లాలో అతడిపై కేసు నమోదైంది. 2006లో సెషన్స్ కోర్టు అతడిని దోషిగా తేల్చి రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఆ కానిస్టేబుల్ ఈ తీర్పును సవాల్ చేస్తూ ఉత్తరాఖండ్ హైకోర్టును ఆశ్రయించాడు. ట్రయల్ కోర్టు తీర్పును 2012లో హైకోర్టు సమర్థించింది. దీనితో అతను సుప్రీంకోర్టుకు వెళ్లాడు. అతడి అప్పీలుపై జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ పీబీ వరాలేలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ట్రయల్ కోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. అయితే ఎక్సైజ్ కానిస్టేబుల్ వయస్సును పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు శిక్షను తగ్గించింది. ప్రస్తుతం 75 ఏళ్ల వయస్సు కలిగిన ఆ వ్యక్తి ఇప్పటికే రెండు నెలలు జైల్లో గడిపినట్లు తెలిపింది. ఈ క్రమంలో ఆయన శిక్షను ఏడాదికి తగ్గిస్తూ తీర్పు ఇచ్చింది.

## ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు.?

కోల్కతా పశ్చిమ బెంగాల్‌లో కీలక ఉన్నతాధికారులను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బదిలీ చేయడంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అర్ధరాత్రి వేళ ఈ బదిలీలు చేపట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కనుసన్నల్లోనే ఈసీ పనిచేస్తోందని, ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని ఆరోపించారు. సోమవారం అర్ధరాత్రి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నందిని చక్రవర్తి, హోం సెక్రటరీ జేపీ మీనాలతో పాటు డీజీపీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ను ఈసీ బదిలీ చేసింది. దీనిపై మమత ఘాటుగా స్పందించారు. “అర్ధరాత్రి ఒంటి గంటకు నాకు మెసేజ్ వచ్చింది. ఇలాంటి చర్యలు ఎప్పుడైనా చూశారా? చీఫ్ సెక్రటరీ ఒక బెంగాలీ మహిళ. ఆమెను తొలగించారు. వీళ్లు బెంగాలీలకు, మహిళలకు వ్యతిరేకులు” అంటూ కేంద్రంపై మండిపడ్డారు. గతంలో అధికారుల బదిలీకి ముందు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముగ్గురి పేర్లతో జాబితాను ఈసీ కోరేదని, కానీ ఈసారి ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని మమత ఆరోపించారు. “ఇదేమైనా ఢిల్లీ లడ్డూ అనుకుంటున్నారా? ఇది వాళ్ల జాగీరా?” అని ప్రశ్నించారు. డీజీపీగా ఉన్న పీయూష్ పాండే బెంగాలీ కాదని, ఆయనను కూడా తొలగించారని గుర్తు చేశారు. బీజేపీకి అనుకూలంగా పనిచేసే వారిని మాత్రమే ఎంపిక చేసుకుంటున్నారని విమర్శించారు. వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ కోల్‌కతాలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. “మీరు అన్నీ మార్చండి.. అయినా సరే బెంగాల్‌లో ప్రభుత్వం మారదు. ఇది నా మాట” అని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి శశి పంజా ఇంటిపై దాడి జరిగినట్లే, తన నివాసంపై కూడా దాడి చేసే అవకాశం ఉందని మమత ఆందోళన వ్యక్తం చేశారు. “ధైర్యం ఉంటే వచ్చి దాడి చేయండి. మేం ఎదుర్కొంటాం” అని సవాల్ విసిరారు. అదే సమయంలో, ప్రజలు సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే చర్యలకు లొంగవద్దని సూచించారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

జలమయమయ్యాయి. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడటంతో ఉద్యోగులు, వాహనదారులు ఇబ్బందిపడ్డారు. మాదాపూర్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. నగరంలో పలుచోట్ల రోడ్లపై నీరు మోకాళ్ల లోతుకు వచ్చింది. నగరంలో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

నగరంలో నెలకున్న ఈ క్లిష్ట పరిస్థితులపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తొలగించేందుకు పంపు సెట్లను ఏర్పాటు చేశారు. మ్యాన్‌హోల్స్ వద్ద సిబ్బందిని కాపలా ఉంచి, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను తొలగించారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణ వ్యాప్తంగా మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. మార్చి 16న వెలువడిన తాజా బులెటిన్ ప్రకారం, బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ మార్పుల కారణంగా ఈ అకాల వర్షాలు కురుస్తున్నాయి.

## ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

సమావేశాలకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించామని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రెండున్నరేళ్లవుతున్నా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు. పంటల వేసే నాటికి కేసీఆర్ రైతుబంధు నిధులు వేసేవారని కేటీఆర్ గుర్తుచేశారు.

రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయాలని కోరారు. రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా అని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని.. రైతుబంధుకు దిక్కే లేదని విమర్శించారు. వృద్ధులు పింఛన్లు, రైతులు, రైతు కూలీలు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఉత్త క్యాలెండర్ తప్ప జాబ్‌లు కనిపించడం లేదని అన్నారు. ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలకు రేవంత్ సర్కార్ మంగళం పడిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

## రాయ్‌పూర్ - విశాఖపట్నం

# భూ కుంభకోణం

వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ ఆర్థిక నేరాల విభాగం/ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తులో భూమి బ్రోకర్లు, ప్రైవేట్ వ్యక్తులు, కొందరు ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు తేలింది. రహదారి నిర్మాణం కోసం భూసేకరణ నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత, రెవెన్యూ రికార్డులను పాత తేదీలతో తారుమారు చేసి భూమిని చిన్న చిన్న భాగాలుగా విభజించినట్లు చూపించారు. తద్వారా భూమికి చెల్లించాల్సిన పరిహారాన్ని కృత్రిమంగా పెంచారు.

ఈ కుట్రలో ప్రధాన నిందితుడైన హర్మీత్ సింగ్ ఖనుజా, అతని అనుచరులు రైతులతో మాట్లాడి, వారి నుంచి అఫిడవిట్లు, ఖాళీ చెక్కులు, ఇతర పత్రాలపై సంతకాలు తీసుకున్నారు. అనంతరం రైతుల పేర్లతో కొత్త బ్యాంకు ఖాతాలు తెరిపించి, పెంచిన పరిహారం మొత్తాన్ని ఆ ఖాతాల్లో జమ చేశారు. తర్వాత, ముందే తీసుకున్న ఖాళీ చెక్కులను ఉపయోగించి, అదనపు పరిహారం మొత్తాన్ని తమ వ్యక్తిగత, అనుబంధ ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. రైతులకు మాత్రం వాస్తవంగా రావలసిన పరిహారం లేదా కొద్దిగా ఎక్కువ మొత్తం ఇచ్చి మోసం చేశారు. ఈ పద్ధతిలో నిందితులు మొత్తం రూ.27.05 కోట్లు పక్కదారి పట్టించినట్లు దర్యాప్తులో తేలింది. ఇందులో రూ.23.35 కోట్ల మేర నిధులను గుర్తించి, వాటితో కూడబెట్టిన ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసినట్లు ఈడీ తన ప్రకటనలో వివరించింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

### సామూహిక హత్యాచారం కేసులో

## రాజమండ్రి జిల్లా కోర్టు కీలక తీర్పు

**- నలుగురు నిందితుకు యావజ్జీవ కారాగార శిక్ష**

**రాజమండ్రి** 2024లో తూర్పు గోదావరి జిల్లా కడియంలో ఓ మహిళపై సామూహిక హత్యాచారం కేసులో రాజమండ్రి జిల్లా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. నలుగురు నిందితుకు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. మహిళ నర్సరీలో పని ముగించుకొని ఇంటికి వెళు ఌడగా.. నిందుతులు ఆమెపై దారుణంగా అత్యాచారానికి పాల్పడి అనంతరం ఆమెను హత్య చేశారు. ఆ తర్వాత మృతదేహాన్ని కాలువలో పడేశారు. ఈ కేసుపై పలు దశల్లో విచారణ చేపట్టిన న్యాయస్థానం నిందితులు నలుగురికి యావజ్జీవ కారాగార శిక్షను విధించింది.


### సనాతన సాంప్రదాయ పరిరక్షణలో

## శ్రీ వైష్ణవుల పాత్ర ప్రశంసనీయం”

**హైదరాబాద్** విశ్వవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో శ్రీవైష్ణవులు భగవత్ సేవ ద్వారా, సనాతన సాంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, ప్రజలలో భక్తి భావను పెంపొందించేందుకు అవిరళంగా కృషి చేయడాన్ని ప్రశంసిస్తూ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామివారు మంగళాశాసనాలను అందించారు.యస్.వి.యస్. ట్రస్ట్ సౌజన్యంతో శ్రీవైష్ణవ సేవా రాష్ట్ర సంఘం, స్వస్తి శ్రీ పరాభవనామ సంవత్సర “ఉగాది ఉత్సవాలు” మరియు “డైరీ- మరియు పంచాంగం” ఆవిష్కరణ కార్యక్రమాన్ని యల్.బి.నగర్లోని యస్.వి.యస్. ట్రస్ట్ వారి “శ్రీవైష్ణవ సదనం”లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి యం.యల్.ఏ. యల్.బి.నగర్,, వేముల శ్రీనివాస్ , ముఖ్యమంత్రి ఓ.యస్.డి. గారలు సమావేశంలో పాల్గొని సందేశాలిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచరాత్రిగమము, ఉభయ వేదాంత పండిత, వేద పండిత, ధార్మిక సాంప్రదాయం సాహిత్యం, మనుష్య యాజ్ఞికం, శ్రీ వైష్ణవ సంప్రదాయ సేవ లాంటి విషయాల్లో ప్రముఖులైన పండితులను “పండిత పురస్కారాలతో” (శ్రీమాన్ గోవర్ధనగిరి జగన్నాథచార్యులు, మరింగంటి కుశేఖరాచార్యులు, మరిగంటి గోవర్ధనాచార్యులు, సుదర్శనం శ్రీనివాసాచార్యులు, అద్దంకి శ్రీనివాస్, దరిపెల్లి లక్ష్మణాచార్యులు, శ్రీముడుంబై లక్ష్మి నరసింహాచార్యులు తదితరులకు) ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ కె. యాదగిరాచార్యులు, ప్రధానకార్యదర్శి సి.హెచ్. లక్ష్మీనాథాచార్యులు, శ్రీ భాష్యం యదుమోహన్, శ్రీ వైష్ణవ సేవా రాష్ట్ర సంఘ అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పీచర కృష్ణమాచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ డింగరి రవి, అదనపు ప్రధాన కార్యదర్శి సత్యనారాయణాచార్యులు, గోవర్ధనగిరి అనంతాచార్యులు, చక్రవర్తుల రామకృష్ణమాచార్యులు, శేషం వెంకటాచార్యులు, కోశాధికారి పవన్, ట్రస్ట్ సభ్యులు డా? సి.హెచ్. రమణాచార్యుల, శరగోపాచార్యులు, నరేంద్రాచార్యులు, మాధవాచార్యులు, వరదాచార్యులు మరియు సంఘ నాయకులు రామకృష్ణచార్యులు, ఫణిహారం శ్రీకాంత కృష్ణమాచార్యులు ప్యారక అరుణ, డింగరి శ్రీకాంత్, నందకిశోర్ తదితరులు 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సమావేశం, ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.బ్రహ్మణ పరిషత్కు పాలకవర్గాన్ని వెంటనే నియామకం చేయాలి.బ్రాహ్మణ పరిషత్లో 50% పదవులను శ్రీ వైష్ణవులకు కేటాయించాలి.తెలంగాణలో ప్రభుత్వం నియామకం చేస్తున్న దేవాలయాల పాలకవర్గాలలో బ్రాహ్మణులతో సమానంగా శ్రీవైష్ణవులకు కూడా నియామకం చేయాలి.గ్రామాలు, మండల కేంద్రాలు, జిల్లాల్లో నివసించే శ్రీవైష్ణవ పురోహితులకు, అర్చకులకు ఇండ్ల స్థలాలు కెటాయించి, గృహాలను మంజూరి చేయాలి.ప్రభుత్వ దేవాలయాల్లో పనిచేసే దూపదీప నైవేద్య అర్చకులకు కల్పిస్తున్న “భీమా సౌకర్యం” మరియు “వైద్య సౌకర్యాలను” ప్రైవేట్ దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు, పురోహితులకు కూడా వెంటనే వర్తించే విధంగా తగు ఉత్తర్వులను విడుదల చేయాలి.

### అమరజీవి పొట్టి శ్రీరాములు గారి

## జయంతి వేడుకలు




**శిరివెళ్ల** ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చాగలమరి మండలం శ్రీ అమరజీవి పొట్టి× శ్రీరాములు గారి జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్కు కార్తీక్ మరియు మండల అధ్యక్షుడు పూజనబోయిన వంశీ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసినటువంటి మహనీయుడు అని అన్నారు×పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. తర్వాత మళ్ళీ 1941-1942 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడు. 1985లో ప్రచురింప బడిన ఆంధ్ర ఉద్యమం కమిటీ అధ్యయనంలో పొట్టి శ్రీరాములు - మహాత్మా గాంధీల మధ్య అనుబంధం గురించి ఇలా వ్రాయబడింది. - “సబర్మతి ఆశ్రమంలో శ్రీరాములు సేవ చరిత్రాత్మకమైనది. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థత లు మూర్తీభవించిన స్వరూపమే శ్రీరాములు. అతని గురువు ప్రపంచానికే గురువు, సత్యాన్ని అహింసను ఆరాధించే ప్రేమమూర్తి. దరిద్ర నారాయణుల ఉద్ధతికి అంకితమైన మహానుభావుడు..... శ్రీరాములు తన కర్తవ్య దీక్షలను ఉత్సాహంగా నిర్వహిస్తూ ఆశ్రమంలో అందరి మన్ననలనూ, కులపతి (గాంధీ) ఆదరాన్నీ చూరగొన్నాడు. అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్ర విద్యార్థి సంఘం కో కన్వీనర్ విష్ణు పవన్ ఆంధ్ర విద్యార్థులు సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్‌చాట్‌లు మానివేయండి

అసెంబ్లీకి ప్రతి ఒక్కరు హాజరు కావాల్సిందే అని స్పష్టం చేశారు. తాము ప్రవేశపెట్టనున్న ఈ బడ్జెట్ ఇన్నోవేటివ్‌గా ఉంటుందని, విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సభలో మాట్లాడే సమయంలో విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. బీఆర్ఎస్ హయాంలో జానారెడ్డి, మల్లు భట్టివిక్రమార్కలకు కూడా మైక్ ఇవ్వని సందర్భాలు ఉన్నాయని, కానీ తాము ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇస్తున్నామని అన్నారు. రాజకీయాల్లో మాట్లాడే మాటల వల్ల వ్యక్తిగత డ్యామేజీ ఏమో కానీ, వ్యవస్థపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పార్టీ, ప్రభుత్వం లైన్‌లోనే స్పందించాలని సూచించారు.

## భారత్‌కు భారీ ఊరట

ప్రభుత్వ రంగ సంస్థ అయిన షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన 'శివాలిక్', 'నందా దేవి' అనే రెండు నౌకలు కలిపి మొత్తం 92,700 మెట్రిక్ టన్నుల ఎల్పీజీని భారత్‌కు తీసుకువస్తున్నాయి. శివాలిక్ ఇప్పటికే తీరానికి చేరుకోగా, 'నందా దేవి' అనే మరో ట్యాంకర్ రేపు ఉదయం గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు రానుంది. ఈ విషయాన్ని కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ కుమార్ సిన్హా ధృవీకరించారు. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని సిన్హా స్పష్టం చేశారు. ప్రస్తుతం హార్ముజ్ జలసంధికి పశ్చిమాన 22 భారత నౌకలు ఉన్నాయని, వాటిలో 611 మంది సిబ్బంది ఉన్నారని తెలిపారు. వీటితో పాటు, యూఏఈ నుంచి సుమారు 81,000 టన్నుల ముడిచమురుతో వస్తున్న 'జగ్ లాడ్కీ' నౌక కూడా ముంద్రా పోర్టుకు వస్తోందని, ఆ నౌకలోని సిబ్బంది కూడా క్షేమంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ప్రపంచంలోని చమురు, గ్యాస్ ఎగుమతుల్లో దాదాపు 20 శాతం హార్ముజ్ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతల నేపథ్యంలో, అధికారులు నౌకల కదలికలను నిశితంగా గమనిస్తూ, షిప్పింగ్ లైన్లకు అవసరమైన మద్దతును అందిస్తున్నారు.

## జగిత్యాలలో రాజకీయ ప్రకంపనలు!

అప్పగించడం, స్థానిక నిర్ణయాల్లో తన ప్రమేయం లేకుండా పోవడం ఆయనను తీవ్రంగా బాధించింది. తనకు, తనను నమ్ముకున్న అనుచరులకు పార్టీలో కనీస గౌరవం, ప్రాధాన్యత దక్కడం లేదని జీవన్ రెడ్డి భావిస్తున్నారు. సీనియర్ నేతా తన సలహాలను పక్కనపెట్టి, కొత్తగా వచ్చిన వారికి ప్రాముఖ్యత ఇవ్వడం ఆయనకు మింగుడుపడటం లేదు. ఈ క్రమంలోనే ఆయన తన సన్నిహితులు, ముఖ్య అనుచరులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. పార్టీలో మనకు గుర్తింపు లేనప్పుడు ఇక్కడ కొనసాగడం కంటే ప్రత్యామ్నాయం చూసుకోవడమే ఉత్తమం అనే అభిప్రాయానికి ఆయన వచ్చినట్టు సమాచారం. ఆయన సోషల్ మీడియా ఖాతాల నుంచి కాంగ్రెస్ పేరును తొలగించడం, తన అనుచరుల సోషల్ మీడియా పోస్టులు పార్టీ మార్పును ధృవీకరిస్తున్నట్టు కనిపిస్తున్నాయి. అయినప్పటికీ బహిరంగంగా మాత్రం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు అని ఆయన కొంత సమయం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది.రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఈ నెల 25న జగిత్యాలలో ఒక భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయాలని జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నారు. ఈ వేదికపైనే ఆయన తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి, వేలాది మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌తో టచ్‌లో ఉన్నారని సమాచారం. పార్టీలో ఆయనకు సముచిత స్థానం, తగిన గౌరవం ఇస్తామని బీఆర్ఎస్ అధిష్ఠానం నుంచి గట్టిగా హామీ లభించినట్టు తెలుస్తోంది.జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత పార్టీని వీడటం కాంగ్రెస్‌కు పెద్ద షాక్ అని చెప్పవచ్చు. ముఖ్యంగా జగిత్యాల నియోజకవర్గంలో ఆయనకు పటిష్టమైన క్యాడర్ ఉంది. ఆయన నిర్ణయం వల్ల కాంగ్రెస్ బలం తగ్గే అవకాశం ఉండగా, బీఆర్ఎస్‌కు ఇది ఉత్తర తెలంగాణలో పెద్ద బూస్ట్‌గా మారనుంది. జగిత్యాలలో బీఆర్ఎస్ బలం మళ్లీ పుంజుకోవడానికి జీవన్ రెడ్డి రాక ఒక వరంలా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో వృద్ధురాలు

**- నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ ఫొటోలతో మోసం**

**హైదరాబాద్,:** సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులతో ప్రజల వద్ద నుండి డబ్బులు లాగేస్తున్నారు. తాజాగా దేశ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫోటోలు, వీడియోలనే వాడుకుంటూ కేటుగాళ్లు రెచ్చిపోయారు. డీప్ ఫేక్ సాంకేతికతతో సృష్టించిన నకిలీ వీడియోను చూసి నిజమని నమ్మిన ఓ వృద్ధురాలు ఏకంగా రూ. 87.96 లక్షలు పోగొట్టుకున్న ఘటన మల్కాజిగిరిలో వెలుగుచూసింది. అసలేం జరిగిందన్న విషయానికి వెళితే.. బాధిత వృద్ధురాలు సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తుండగా, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ స్టాక్ మార్కెట్ పెట్టుబడుల గురించి వివరిస్తున్నట్లు ఉన్న ఒక వీడియో ఆమె కంటపడింది. అది ఏఐతో సృష్టించిన నకిలీ వీడియో అని తెలియని ఆమె, సాక్షాత్తు మంత్రి గారే చెబుతున్నారు కదా అని నమ్మి ఆ వీడియో లింక్‌ను క్లిక్ చేశారు.

లింక్ క్లిక్ చేసిన వెంటనే సైబర్ కేటుగాళ్లు రంగంలోకి దిగారు. బాధితురాలికి వాట్సాప్ కాల్స్ చేసి తాము పెద్ద ట్రేడింగ్ సంస్థ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో 'ట్రేడ్ యాప్' అనే ప్లాట్‌ఫామ్‌లో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని నమ్మించారు. ఇందుకోసం ఆమె ఐడీ ప్రూఫ్స్, బ్యాంక్ అకౌంట్ వివరాలు తీసుకుని, ఒక యూజర్ ఐడీ, పాస్వర్డ్ క్రియేట్ చేసి ఇచ్చారు. ఇక అంతే వారి అసలైన ప్లాన్ అమలు చేశారు. మొదట నమ్మకం కలిగించడానికి కేవలం రూ. 60 వేలు ఇన్వెస్ట్ చేయించారు. ఆ తర్వాత లాభాలు వస్తున్నట్లు నకిలీ గ్రాఫిక్స్ తో స్క్రీన్ పై చూపించి.. దఫదఫాలుగా మొత్తం రూ. 87.96 లక్షలు డిపాజిట్ చేయించుకున్నారు. తన అకౌంట్‌లో భారీగా డబ్బు కనిపిస్తుండటంతో, బాధితురాలు ఆ మొత్తాన్ని విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్నించారు. అయితే సాంకేతిక కారణాలు చెప్తూ కేటుగాళ్లు ఆమెను అడ్డుకున్నారు. ఎంత ప్రయత్నించినా డబ్బు చేతికి రాకపోవడంతో, తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు వెంటనే మల్కాజిగిరి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఇక బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఆ డబ్బు ఏ అకౌంట్ల లోకి వెళ్లిందో దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి అనుమానాస్పద లింక్స్ లేదా కాల్స్ వస్తే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.



తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్

మంగళవారం - 17 మార్చి 2026 - పేజీలు


## వంటగ్యాస్ ధరలు తగ్గించాలని
# సీపీఐ నిరసన

**- సీపీఐ కల్వకుర్తి నియోజకవర్గ సహాయ కార్యదర్శి దార దాసు**



**కల్వకుర్తి మార్చి 16:** పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలని సోమవారం కల్వకుర్తి పట్టణంలో సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి పరిషరాములతో కలిసి అందరిలో పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా సీపీఐ కల్వకుర్తి నియోజకవర్గ సహాయ కార్యదర్శి దార దాసు మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వంట గ్యాస్ ధరలు పెంచి మహిళలకు ఇబ్బందులను గురి చేయడమే కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గొప్ప కానుక అని సీపీఐ కల్వకుర్తి నియోజకవర్గం సహాయ కార్యదర్శి దార దాసు అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు నిరంతరాయంగా పెంచుతున్నారని విమర్శించారు. యుద్ధం నెపంతో వంట గ్యాస్ పై రూ.60, వాణిజ్య సిలిండర్ పై రూ.115 పెంచారని, మరి యుద్ధాలు లేనప్పుడు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ భారతదేశంలో ఎందుకు పెంచారని ప్రశ్నించారు. ఒకవైపు వంట చెరుకు వాడకాన్ని తగ్గించాలని, వాయు కాలుష్యాన్ని నివారించాలని నీతులు చెబుతూ మరోవైపు ఇష్టా రీతిగా ధరలు పెంచుతూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఉపాధి లేకుండా చేసి వారు ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం మాత్రం నిరంతరం వస్తు సేవల ధరలను పెంచుతూ అర కోర ఆదాయాలకు సైతం కోతలు పెడుతున్నదని విమర్శించారు. సామ్రాజ్య వాద దేశాలకు భయపడి దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు,తాకట్టుపెట్టడం ఏమిటనిప్రశ్నించారు. సామ్రాజ్య వాద దురహంకారంతో అమెరికా ఇజ్రాయిల్ దేశాలు కలిసి ఇరాన్ పై చేస్తున్న దాడుల వల్లే ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. తక్షణమే ఇరాన్ పై దాడులను ఆపి శాంతి చర్చలు జరపాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో దీర్ఘ కాల ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాజు, శివరాజు,వాన రాసి శివ, వెంకటయ్య, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు
# మృతదేహానికి నివాళి



కల్వకుర్తి మార్చ్ 16 (అక్షర గళం) కల్వకుర్తి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రాజు యాదవ్ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించిన విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతదేహానికి పూలమాల వేసి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నేడు కల్వకుర్తి పట్టణంలో
# ముస్లిం సోదరులకు ప్రభుత్వ ఇఫ్తార్ విందు



**కల్వకుర్తి మార్చి 16 (అక్షర గళం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న ఇఫ్తార్ విందు నేడు సాయంత్రం 6గంటలకు కల్వకుర్తి పట్టణంలో అశోక థియేటర్ పక్కన అబుబాకర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించ అన్నట్లు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారు హాజరు కానున్నారని నాయకులు, మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం ఆయన కోరారు.

## పెంచిన వంట గ్యాస్ నిత్యావసర వస్తువుల
# ధరలను తగ్గించాలి

**- సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు..**

**- సహాయ కార్యదర్శి దార దాసు...**




**కల్వకుర్తి మార్చి 16 (అక్షర గళం)** పెంచిన వంట గెస్ ధరలు పెట్టికి తగ్గించాలని సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పులిజాల పరుశరాములు, సిపిఐ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం సహాయ కార్యదర్శి దార దాసులు డిమాండ్ చేశారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఉదయం ఆందోళన చేపట్టారు.సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ యుద్ధం వలన వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి గ్యాస్ సిలిండర్ దొరకడం లేదు. యుద్ధం పేరుతో నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారు. ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగే ధరలను అదుపు చేసి యుద్ధాన్ని ఆపేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ అనితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నేరటి రాజు, వడ్డేమాన్ యేసు, శివుడు, వానరాశి శివ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జి కె జ్ఞానమాల కమిటీ ఆధ్వర్యంలో
# మహనుభావులకు 7వ జ్ఞానమాల

**- ముఖ్య అతిధిలుగా విచ్చేసిన కొడాలి చంటి, ప్రసాద్**




**కీసర,మార్చి 16, (అక్షర గళం) :** కీసర సర్కిల్ -1 దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని జ్ఞానమాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ప్రతి ఆదివారం పూల మాల కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం (జ్ఞానమాల) 7వ వారాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా కొడాలి చంటి, ప్రసాద్ లను ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహనీయుల యొక్క ఆశయాలను వారి యొక్క స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అమెరికాలో ఒక సందర్భంలో ప్రసాద్ ను కలవడం అక్కడ కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానంలో ముందుకు వెళ్లాలని చర్చించుకున్నామని గుర్తు చేశారు.భారత రాజ్యాంగం లో మనకు కల్పించిన హక్కుల గురించి ఇంకా అనేక విషయాలు వారు చెబుతూ ఆర్ జి కె కాలనీ, డబుల్ బెడ్ రూమ్ అహ్మద్ గూడ అంబేద్కర్ సంఘానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ గొల్లూరి రాజు, మాజీ కౌన్సిలర్, గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,ముఖ్య సలహాదారు అబ్బులు, కార్యనిర్వాహక అధ్యక్షులు పాము రంగయ్య,కోశాధికారి గాలి సురేష్, సంయుక్త కార్యదర్శులు నామడి రాజా,రామకృష్ణ,సందీప్,సహాయ కార్యదర్శిలు నరేష్,కన్నయ్య,జి.దాసు,ఎండి ఖదీర్,డి నాగేశ్వరరావు, డి అజయ్,ఎం వెంకటేష్,జి ప్రభాకర్,బి గౌతమ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను బకాయిలు చెల్లించకపోతే ఇంటికి తాళం

**- కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ కమిషనర్ షేక్ మహమూద్**





కల్వకుర్తి మార్చి 16 (అక్షర గళం) మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆస్తిపన్ను బకాయిలను నోటీసులు జారీ చేసినప్పటికీ చెల్లించకపోతే ఇంటికి, వ్యాపార సముదాయాలకు తాళం వేస్తామని మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్ హెచ్చరించారు. నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో పట్టణంలోని కురుమిద్ద రోడ్డులో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్కు సోమవారం లాక్ వేసి సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆస్తి పన్ను బకాయిలను ప్రతి ఒక్కరు చెల్లించాలని కోరారు.



## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి
# భూమి పూజ



కల్వకుర్తి ,(అక్షర గళం) మార్చి 16 కల్వకుర్తి నియోజకవర్గంలోని మాదాయపల్లిలో నూతనంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్థానిక నాయకులు సోమవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్ సుధాకర్, ఉప సర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇందిరమ్మ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుల్ల సుధాకర్. ఉప సర్పంచ్ చిల్కం ఆంజనేయులు. తుడుం భాస్కర్. చిల్కం రవికుమార్. వార్డు నెంబర్ బయ్యా కళావతి సత్యనారాయణ బయ్యా నిరంజన్. ముదిగొండ రమేష్. గ్రామ పంచాయతీ సెక్రటరీ మహేష్. ముదిగొండ రాములు. ముదిగొండ సాయిలు. ముదిగొండ జంగయ్య. ముదిగొండ బాలయ్య ముదిగొండ పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

**- ఉప్పల వెంకటేష్ సహకారంతో పాఠశాల ఫీజు అందజేత**



కల్వకుర్తి మార్చి 16 (అక్షర గళం) కల్వకుర్తి మండల పరిధిలోని గుండూరు గ్రామానికి చెందిన బోడా క్రాంతి, తండ్రి బీరప్ప అనారోగ్యాలతో బాధపడుతూ అకాల మరణం చెందారు. హుస్సేన్ తెలుసుకున్నావు ఉప్పల వెంకటేష్ వారి యొక్క పిల్లలు విద్యకు దూరమవుతున్నారని క్రాంతి అబ్బాయి పూర్తి చదువు బాధ్యతను తాను తీసుకుంటానని గత సంవత్సరం ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం ఫీజుని చెల్లించారు కార్యక్రమంలో ఉపన ట్రస్ట్ సభ్యులు దారమోని గణేష్ తదితరులు ఉన్నారు

### ఉన్నతి & శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# చైర్స్, టేబుల్స్ పంపిణి



కల్వకుర్తి మార్చి 16 (అక్షర గళం) కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలం MRO ఆఫీస్ కు నూతనంగా నియమితులు అయ్యి వచ్చిన సర్వేయర్స్ మరియు GPO లకు కావాల్సిన 25 చైర్స్, 5 టేబుల్స్ సోమవారం అందజేశారు. అనంతరం ఉన్నతి&శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ అందజేశారు అందజేశారు. ఈ సందర్భంగా ఋ సంతోష్ మాట్లాడుతూ.... ఉన్నతి ఫౌండేషన్ విద్య, వైద్యం, స్వయం ఉపాధి, మౌలిక వస్తువుల కల్పన కోసం పనిచేయడం అభినందనీయం మరియు మా ఆఫీసుకు ఫర్నిచర్ అందజేసిన ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదములు అని కొనియడారు.ఈ కార్యక్రమాలో ఫౌండేషన్ కార్యదర్శి బండి రఘుపతి, సభ్యులు వంకూరి శ్రీరామ్, వసపుల రమేష్, తుమ్మల యాదగిరి,RI శ్రవణ్ కుమార్, శ్రీకాంత్, GPO లు, సర్వేయర్స్, సిబ్బంది తదితరులు పాలుగోన్నారు


## రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపిన సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి





కల్వకుర్తి మార్చి 16 (అక్షర గళం) తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వెన్న నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు అవుకిత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సోమవారం ఒక పత్రిక పట్టణంలో ప్రత్యేక అభినందనలు తెలిపారు.సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేకసలహాదారు నూతనంగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన. శ్రీ వేం నరేందర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గౌరవనీయులు వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని,పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల సమస్యలను బలంగా వినిపిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆకాంక్షించారు,అలాగే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లి, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని ఆ ప్రకటనలో ఆయన కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



కల్వకుర్తి మార్చి 16 (అక్షర గళం) కల్వకుర్తి మండలంలోని ఎల్లికల్ 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మతుల కారణంగా మంగళవారం మంగళవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ శ్రీనివాస్ నాయక్ సోమవారం సాయంత్రం తెలిపారు. ఉపకేంద్రం పరిధిలోని తిమ్మరాశి పల్లి, జంగారెడ్డిపల్లి, ఇండస్ట్రియల్ ఫీడర్ల పరిధిలో సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. విద్యుత్ సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

### పాఠశాలకు సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్

## సీసీ కెమెరాలు అందజేత



వెల్దండ మార్చి 16 (అక్షర గళం) వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల కు సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్ సొంత ఖర్చులతో సీసీ కెమెరాలు అందజేశారు.సోమ వారం సీసీ కెమెరాలను పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు.సీసీ కెమెరాల ఏర్పాటునుసర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్ పరిశీలించారు.పాఠ శాల ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరగ కుండా సీసీ కెమెరాలు పనిచేస్తాయని సర్పంచ్ అన్నారు.అదేవిధంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోగ్రామస్తులు గోదా ప్రేమ్ కుమార్ మల్లేష్ శ్రీను ప్రధాన ఉపా ధ్యాయు లు జంగయ్య ఉపాధ్యా యులు కిషన్ రావు మురళీ మనోహర్ జైపాల్ సురేష్ జనార్ధన్ అబ్దుల్లా తదితరులు పాల్గొ న్నారు

# పోచారం నిర్మాణాలపై అవినీతి నీడ..?



- పోచారంలో ఆరు అంతస్తుల రెండు భవనాలపై వివాదం..
- ఇన్ఫోసిస్ సమీపంలో అక్రమ నిర్మాణాల ఆరోపణలు..
- ప్రముఖ పత్రికల్లో వార్తలు, సోషల్ మీడియాలో ప్రశ్నలు
- వైరల్ అవుతున్న నిర్మాణాల వ్యవహారం..
- టౌన్ ప్లానింగ్ అధికారులపై అవినీతి అనుమానాలు.?..
- ఫిర్యాదులు వచ్చినా చర్యలు లేవని స్థానికుల ఆగ్రహం..
- ఉన్నతాధికారుల మౌనంపై ప్రజల్లో ప్రశ్నలు..
- విచారణ జరపాలి..చర్యలు తీసుకోవాలి స్థానికుల డిమాండ్..



**పోచారం, మార్చి 16, (అక్షర గళం)** ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం డివిజన్‌లో అక్రమ నిర్మాణాల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కళ్లకు కనిపించేలా నిర్మితమవుతున్న రెండు భారీ భవనాలు అధికారుల పర్యవేక్షణలో కనిపించకపోవడం స్థానికుల్లో అనుమానాలకు తావిస్తోంది. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం కారణాలు ఏమిటి.? లక్షల్లో అవినీతి ముసుగులో మౌనం పాటిస్తున్నారా? అన్న ప్రశ్నలు ఇప్పుడు బహిరంగంగా వినిపిస్తున్నాయి. పోచారం డివిజన్‌లో ఇన్ఫోసిస్ కంపెనీ సమీపంలోని సర్వే నంబర్లు 59, 60లో నిర్మాణమవుతున్న రెండు ఆరు అంతస్తుల భవనాలపై గత రెండు నెలలుగా పలు పత్రికల్లో వరుస కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల సోషల్ మీడియా వేదికలైన



వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్‌లలో ఈ విషయంపై పోస్టులు వైరల్ కావడంతో ఘట్‌కేసర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇంత పెద్ద నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికులను ఆగ్రహానికి గురిచేస్తోంది. స్థానికుల





ఫిర్యాదులు, పత్రికల్లో వస్తున్న కథనాలు ఉన్నప్పటికీ ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డి, ఉప్పల్ జోన్ కమిషనర్ రాధికా గుప్తా స్థాయిలోనూ ఎలాంటి చర్యలు కనిపించకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా చూసుకుంటే మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా లో అభివృద్ధి చెందుతున్న పోచారం డివిజన్ ప్రాంతంలో ఆరు అంతస్తుల రెండు భారీ భవనాలు నిర్మించడం సాధారణ విషయం కాదని స్థానికులు అంటున్నారు. నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా? ప్లాన్ ఆమోదం పొందిందా? సెట్బ్యాక్ నిబంధనలు పాటించాయా? అనే అంశాలపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల వాదన ప్రకారం ఈ నిర్మాణాలు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా కొనసాగుతున్నాయని స్పష్టంగా ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఘట్‌కేసర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న కింది స్థాయి పర్యవేక్షణ సిబ్బందితో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులు, ఉన్నతాధికారుల వరకు లక్షల రూపాయల లావాదేవీలు జరిగాయని కొంతమంది ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు.

అధికారుల సహకారం లేకుండా ఇలాంటి భారీ నిర్మాణాలు సాగవని స్థానికులు, సమీపంలోని ఐటీ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా వ్యాఖ్యానిస్తున్నారు.ఈ నేపథ్యంలో పోచారం డివిజన్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు వెంటనే దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఈ వ్యవహారం మరింత పెద్ద వివాదంగా మారే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు..

# మున్సిపల్ కార్మికులందరికీ ఇఎస్ఐ,పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలి

### - మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బంగారు నర్సింగ రావు



కీసర సర్కిల్-01 మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ (KMWEU)
రి.నెం. హెచ్-18, (సి.ఐ.టి.యు. అనుబంధం)
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC)
ఆఫీస్ : 1-7-83/1/1, కమలానగర్, ఇ.సి.ఐ.యల్. క్రాస్ రోడ్, హైదరాబాద్.
బంగారు నర్సింగరావు అధ్యక్షులు - 8333910434
గడ్డం వెంకటేష్ కార్యదర్శి - 9290199922
మోత్కుపల్లి రాములమ్మ కోశాధికారి - 8499838796

తేది. 16/03/2026

శ్రీయుత గౌరవనీయులైన శ్రీమతి : ఎన్.వసంత మేడం గారు,
డిప్యూటీ కమిషనర్, కీసర సర్కిల్ - 01,
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జి.హెచ్.ఎం.సి), తెలంగాణ.
ఆర్యా!

విషయం : కార్మికులందరికీ ఇఎస్ఐ, పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలి.

కీసర సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్స్, ఎంటామాలజీ, శానిటేషన్, ఫాగింగ్, ఎలక్ట్రీషన్, వాటర్ వర్క్ సిబ్బంది మరియు డ్రైవర్స్ అందరికీ ఈ.ఎస్.ఐ., పీ.ఎఫ్. సౌకర్యం కల్పించాలి. గతంలో అనేక ఆందోళన పోరాటాల ఫలితంగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఉన్నప్పుడు అప్పటి మున్సిపల్ కమిషనర్ వెంకటరెడ్డి గారు సానుకూలంగా స్పందించి అవుట్సోర్సింగ్ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు సుమారు 302 మందికి పైగా కార్మికులందరికీ ఈ.ఎస్.ఐ., పీ.ఎఫ్. సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేశారు. అమలు కోసం కృషి చేశారు. రెండు మూడు నెలలు మాత్రమే ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్. డబ్బులు కార్మికుల ఎకౌంట్లో జమ చేయడం జరిగింది.

గడిచిన కొన్ని నెలలుగా ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్. డబ్బులు జమ కావడం లేదు. ఈ విషయమై సంబంధిత అధికారులను అడిగితే స్పష్టత రావడం లేదు. అధికారుల నిర్లక్ష్యం, సమన్వయం లేకపోవడం మూలంగానే కార్మికులకు అందాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం అందడం లేదు. జిహెచ్ఎంసి లో మున్సిపాలిటీ విలీనమైన తర్వాత కార్మికుల సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థంగాని పరిస్థితిలో కార్మికులు ఉన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు దృష్టి సారించి త్వరితగతిన కార్మికులందరికీ ఈఎస్ఐ,పిఎఫ్ అందే విధంగా చర్యలు తీసుకోవాలనీ కీసర సర్కిల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తుంది.

డిమాండ్స్:
1) కీసర సర్కిల్ 01,పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి.
2) కార్మికులందరికీ జిహెచ్ఎంసి జీతాలు అమలు చేయాలి.
3) వారాంతరపు సెలవులు,జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలి.
4) కార్మికులందరికీ మున్సిపల్ కిట్స్ అందజేయాలి.
5) కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలి.
6) మున్సిపల్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి.

బంగారు నర్సింగరావు అధ్యక్షులు (KMWEU-CITU) 8333910434
గడ్డం వెంకటేష్ కార్యదర్శి - 9290199922
మోత్కుపల్లి రాములమ్మ కోశాధికారి - 8499838796

H.M.C. INWARD Dt: 16/3/26 Keesara Circle-1, Malkajgiri Zone

**కీసర, మార్చి 16,(అక్షర గళం) :**ఁకీసర సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బంగారు నర్సింగ రావు ఆధ్వర్యంలో కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతినెల మున్సిపల్ కార్మికుల కు జీతాలు సరైన సమయంలో అందడం లేదని,గత నెల జీతాలు ఇప్పటివరకు జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కీసర సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్స్,ఎంటామాలజీ, శానిటేషన్,ఫాగింగ్,ఎలక్ట్రిషన్,వాటర్ వర్క్ సిబ్బంది అందరికీ ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని,గతంలో అనేక ఆందోళన పోరాటాల ఫలితంగా దమ్మాయిగూడ మున్సిపల్ అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు సుమారు 302 మందికి పైగా కార్మికులందరికీ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం ఉండేది కానీ రెండు మూడు గడిచిన కొన్ని నెలలుగా ఈఎస్ఐ పీఎఫ్ డబ్బులు జమ కావడం లేదు. ఈ విషయమై సంబంధిత అధికారులను అడిగితే స్పష్టత రావడం లేదు. అధికారుల నిర్లక్ష్యశీ, సమన్వయం లేకపోవడం మూలంగానే కార్మికులకు అందాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం అందడం లేదు.జిహెచ్ఎంసి లో మున్సిపాలిటీ విలీనమైన తర్వాత కార్మికుల సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థంగాని పరిస్థితిలో కార్మికులు ఉన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు దృష్టి సారించి త్వరితగతిన కార్మికులందరికీ ఈఎస్ఐ,పిఎఫ్ అందే విధంగా చర్యలు తీసుకోవాలనీ కీసర సర్కిల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేస్తుంది. ప్రధానంగా కీసర సర్కిల్ 01,పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి,కార్మికులందరికీ జిహెచ్ఎంసి జీతాలు అమలు చేయాలి,వారాంతరపు సెలవులు,జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలి,కార్మికులందరికీ మున్సిపల్ కిట్స్ అందజేయాలి,కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలి,మున్సిపల్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి,ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ యూనియన్ నాయకులు రాములమ్మ, కందెపెల్లి అశ్విని నేతరి రాజేశ్వరి,శారద, లింగం గారి రాజశేఖర్,రేణుక,జ్యోతి,మాతమ్మ,ఎల్లమ్మ, పద్మ ,నాగమ్మ ,లక్ష్మమ్మ, సుగుణ, బాలమ్మ ,రేణుక, పోచమ్మ, అనిత, నర్సమ్మ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరథి డిగ్రీ కాలేజ్‌లో ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు




అక్షర గళం, కుత్బుల్లాపూర్ : . ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలి, అలా చేస్తేనే ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి. నర్సింహా రావు అన్నారు. చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు , రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హజరై మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు, రహదారిపై పాటించాల్సిన జాగ్రత్తలు, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్‌లో మెసేజ్‌లు టైప్ చేస్తూ నడవడం లేదా డ్రైవింగ్ చేయడం, రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడం వలన జరిగే ప్రమాదాలు మరియు మరణాలపై వీడియోలు చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 105 గురించి కూడా వివరించి, చట్టాలను ఉల్లంఘించినట్లయితే ఎదురయ్యే శిక్షల గురించి విద్యార్థులకు తెలియజేశారు మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం , మూడో సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో




హాజరై ట్రాఫిక్ భద్రతపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, బోధన , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

# కీసరలో దోమల సమస్యను వెంటనే అరికట్టాలి

**-ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ వసంతకు వినతి**

**- మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్ డిమాండ్**




**కీసర, మార్చి 16 (అక్షర గళం) :** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ పరిధిలోని కీసర ఉమ్మడి గ్రామంతో పాటు అంకిరెడ్డిపల్లి, చీర్యాల, యాద్గర్‌పల్లి, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి గ్రామాలలో తీవ్రంగా పెరిగిన దోమల సమస్యను వెంటనే అరికట్టాలని కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కీసర సర్కిల్--1 ప్రజల తరపున ఆయన కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంతకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో గ్రామపంచాయతీ పాలనలో సర్పంచులు, సెక్రటరీలు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫాగింగ్ యంత్రాల ద్వారా ప్రతి వీధిలో దోమల నివారణ చర్యలు చేపట్టేవారని తెలిపారు. దీంతో దోమల సమస్య కొంతవరకు నియంత్రణలో ఉండేదని పేర్కొన్నారు.అయితే ప్రస్తుతం ఈ గ్రామాలను గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం చేసిన తర్వాత దోమల నివారణ చర్యలు సరైన విధంగా చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు. ఫాగింగ్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించకపోవడంతో దోమల సంఖ్య విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.దోమల కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు జ్వరాలు, వైరల్ వ్యాధులతో బాధపడుతున్నారని, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కీసర డివిజన్--1 పరిధిలో వెంటనే ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు.అదేవిధంగా కాలువలు, చెత్త నిల్వలు, నిల్వ నీటి ప్రాంతాలను శుభ్రపరిచి దోమల పెరుగుదలను నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- తాడిపర్తి సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్**

**- ఉచిత శిబిరానికి విశేష స్పందన**




**యాచారం, అక్షరగళం :** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తాడిపర్తి గ్రామ సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ వద్ద ఎల్.బి నగర్ కామినేని ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడానికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముప్పిడి రమేష్, ఆసుపత్రి వైద్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.?

# ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

**- బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కీసర మండల డిప్యూటీ ఎంఆర్ఓ కు వినతి**




13 MAR 2026
OFFICE OF THE TAHSILDAR
KEESARA MANDAL, MEDCHAL-MALKAJGIRI

ధన్యవాదములతో.
భవదీయులు
కొండబోయిన నాగరాజు యాదవ్
అధ్యక్షులు, నాగారం డివిజన్

# 5-1-53, Rampally, Nagaram Muncipality, Medchal Malkajgiri Dist. - 501 301
: nagarajukondaboina@gmail.com
: Kondaboina Nagaraju Yadav
@nagaraj_yadav



**కీసర, మార్చి 16,(అక్షర గళం) :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి చేతుల మీదుగా కీసర మండల డిప్యూటీ ఎంఆర్ఓ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే సమయంలో ప్రజలకు పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన విషయం విదితమే అన్నారు.అయితే ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు ఇచ్చిన ఆరు హామీల అమలులో స్పష్టత లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొంది అన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని,ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం శ్యాంసుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుధవరం లక్ష్మి, మాజీ ఎంపిటిసి తరుగోప్పల బలరాం,కీసర మండల బిజెపి అధ్యక్షులు కోలా బాల రాజ్ యాదవ్,నాగారం డివిజన్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్,మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు బుధవరం వేణుగోపాల్, సీనియర్ నాయకులు నక్క కిషోర్ గౌడ్, రవీందర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు వల్లల శ్రీనివాస్ గౌడ్, ఎలసాని నాగరాజు యాదవ్, కార్యదర్శి సురేందర్ రెడ్డి, సూర్యశేఖర్ రెడ్డి, జూపల్లి నరేష్, ముద్రగణం శ్రీనివాస్ యాదవ్, సూర్వి రాజు గౌడ్, సంతోషి, సతీష్, మధు గౌడ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## చలి వేంద్రాని ప్రజలు

# సద్విని యోగం చేసుకోవాలి






వెల్దండ మార్చి 16 (అక్షర గళం)వెల్దండ మండల కేంద్రంలోని ప్రజల ప్రయాణికులకు దాహార్తిని తీర్చడానికి వెల్దండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాని కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను గ్రామపంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్ వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండులో చలి వేంద్రాని ఏర్పాటు చేశామని ప్రజలు ప్రయాణికులు నీరు వృదా చేయకుండా ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రానీ ఏర్పాటు ప్రతిరోజు ఆర్టీసీ బస్టాండ్ నుండి వందలాదిమంది ప్రయాణాలు సాగిస్తారని, బస్టాండులో తాగునీరు అందుబాటులో లేక ఎంతోమంది వృద్ధులు, పిల్లలు, ఎంతోమంది అల్లాడుతున్నారన్నారు. వారందరి దాహం తీర్చేలా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండులో చలి వేంద్రాని ఏర్పాటు చేసి, చల్లని నీటిని అందించడం జరుగుతుందని ప్రజలు ప్రయాణికులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను వార్డు నెంబర్ సభ్యులు గుద్దేటి కిష్టాల్ పురుషోత్తం చారి ముదిగొండ కవిత రమేష్ మల్లేశ్వరి రంగనాథం మారేపల్లి శ్రీను మసిగుండ్ల వెంకటేష్ కొండయ్య శేఖర్ పిల్లి దేవేందర్ రేవెల్లి మానస రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యల పుల్లయ్య వెంకటయ్య మల్లయ్య మట్ట నిరంజన్ గౌడ్ మట్ట చంద్రశేఖర్ గౌడ్ మట్ట భరత్ గౌడ్ ఈదులపల్లి శ్రీనివాసులు ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు

# కీసరలో పట్టపగలే ఇల్లు చోరీ

**- తలుపులు పగులగొట్టి 3 తులాల బంగారం, మొబైల్ అపహరణ - కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**






**కీసర, మార్చి 16 (అక్షర గళం) :** కీసర మండలంలోని సుభాష్ నగర్ కాలనీలో పట్టపగలే ఇల్లు చోరీ జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కాలనీలో నివాసం ఉంటున్న ఆర్. వెంకట్ రెడ్డి భార్య శిరీష ఇంట్లో ఈ చోరీ జరిగింది.ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అనంతరం ఇంట్లో ఉన్న అల్మారాలు పరిశీలించి సుమారు మూడు తులాల బంగారం మరియు ఒక మొబైల్ ఫోన్‌ను అపహరించి పరారయ్యారు.ఇంటివారు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి తలుపులు తెరిచి ఉండటం గమనించారు. లోపలికి వెళ్లి చూడగా బంగారం, ఐఫోన్ కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దొంగలను పట్టుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. కాలనీలో ఇటీవల జరుగుతున్న చోరీ ఘటనలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాల అభివృద్ధి కోసమే..

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



వెల్దండ మార్చి 16 (అక్షర గళం ) గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసమే ప్రజా పాలన ప్రణాళిక ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వెల్దండ ఎంపీడీవో ఈసం కృష్ణయ్య అన్నారు. సోమవారం వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి, బండోని పల్లి గ్రామాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు ఇంటి పన్ను వందశాతం వసూలు చేయాలని సూచించడం జరిగింది. అలాగే ఆయా గ్రామాల్లో త్రాగునీరు పారిశుద్ధ్యం నిర్వహణను పరిశీలించారు. నర్సరీలను, సెగ్రికేషన్ సెట్స్ ను పరిశీలించడం జరిగింది. నర్సరీలలో నాటిన విత్తనాల నాణ్యతను పరిశీలించి విత్తనాలు మొలకెత్తాలంటే నీరు తగినంత ఉండాలని ఆయా గ్రామాల క్షేత్ర సహాయకులకు సూచించారు. ఏప్రిల్ 20వ తేదీ వరకు గృహప్రవేశం చేయుటకు ఇందిరమైండ్ల లబ్దిదారులను చైతన్య పరచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపిఎం ఈశ్వర్ జీ, సర్పంచులు ప్రసాద్ గౌడ్, ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, క్షేత్ర సహాయకులు కానుగుల వెంకటేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ నగర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



అక్షర గళం, కుత్బుల్లాపూర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం 16వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిధిగా హజరై ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వరలక్ష్మి పాండు ముదిరాజ్, 16వ వార్డ్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా శాల్వతో సన్మానించారు మహిళమానులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మహిళా అధ్యక్షురాలు రజితా రెడ్డి, మాజీ వార్డ్ మెంబెర్ రామేశ్వరి,వి6 చంద్రవ్వ తదితరులు పాల్గొన్నారు.

# రిషి యుబిఆర్ ఉమెన్స్ కాలేజ్‌లో

# సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పై అవగాహన






అక్షర గళం, కూకట్ పల్లి : 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పై కూకట్ పల్లి లోని రిషి యుబిఆర్ ఉమెన్స్ కాలేజ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీర్ బి. రాజేందర్ పాల్గొని ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానికారక ప్రభావాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు , జీవ వ్యవస్థలకు కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి పాటించాల్సిన నియమాలు ప్రత్యామ్నాయ మార్గాల గురించి వివరించారు.సుమారు 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు కొంతమంది విద్యార్థులు ప్రసంగించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. విద్యార్థులు చాలా చురుకుగా ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై క్విజ్ ప్రశ్నల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు భార్గవి, విద్యార్థులు , అధ్యాపకులు , వారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకై

## - ప్రముఖ రేడియంట్ అప్లికేంట్ ఊ ఎలక్ట్రానిక్" సంస్థ ప్రతినిధులతో సమావేశమైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి


కల్వకుర్తి మార్చి 16 (అక్షర గళం) కల్వకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊ టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సోమవారం తుక్కుగూడలోని ఈ-సిటీ నందుగల ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో మంచి గుర్తింపు పొందిన సంస్థ అయిన మరియు అంతర్జాతీయ స్థాయిలో టెలివిజన్,ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీలో ముందున్న స్కైవర్త్ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ కంపెనీలు దేశవ్యాప్తంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఎలక్ట్రానిక్స్ తయారీ,అసెంబ్లీ,టెక్నికల్ ఆపరేషన్స్,క్వాలిటీ కంట్రోల్, ప్యాకేజింగ్,లాజిస్టిక్స్ వంటి అనేక రంగాలలో ఉద్యోగాలను అందిస్తున్నాయని తెలుపుతూ కల్వకుర్తి నియోజకవర్గం మరియు పరిసర ప్రాంతాల యువతకు కూడా ఈ సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ముఖ్యంగా స్థానిక నిరుద్యోగ యువతకు బస్ సౌకర్యం మరియు వసతి సదుపాయాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా తమ వంతు సహకారం అందించాలని కంపెనీ ప్రతినిధులను కోరడం జరిగిందని తెలిపారు. అలాగే.. ఇప్పటికే యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలతో నిరుద్యోగయువతకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నామని, భవిష్యత్తులో కల్వకుర్తి యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు తీసుకురావడమే తన లక్ష్యమని, నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు గొప్ప సంకల్పంతో తన వంతు ప్రయత్నం చేస్తున్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.. కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేరోస్ కల్వకుర్తి డివిజన్

# నూతన కమిటీ ఎన్నిక

### - అధ్యక్షులుగా పోలే చంద్రశేఖర్, జనరల్ సెక్రెటరీగా ముత్యాల రమేష్



వెల్దండ మార్చి 16 (అక్షర గళం) కల్వకుర్తి డివిజన్ నూతన స్వేరోస్ కమిటీని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులుగా వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలె చంద్రశేఖర్, జనరల్ సెక్రెటరీగా ముత్యాల రమేష్ లను నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ.. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్థాపించిన స్వేరోస్ నెట్వర్క్ ను ముందుకు తీసుకెళ్తామని, అక్షరమే ఆయుధంగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ ఆశయాల కోసం పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరోస్ ఆరె కంటి మల్లయ్య, విజయ్ కుమార్, దుబ్బ నాగేష్, మల్లేష్, మాజీ డివిజన్ అధ్యక్షులు వట్టెపు కిషోర్, పకాడీ శశి కుమార్, ముత్యాల నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జూపల్లి భాస్కరరావు

కల్వకుర్తి మార్చి 16 (అక్షరగళం) మాజీమంత్రి మహబూబ్నగర్ మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ ను హైదరాబాదులో ఆయన నివాసంలో సోమవారం వెల్దండ సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని జూపల్లి భాస్కరరావు ఆకాంక్షించారు.



# బుద్ధానగర్‌లో తలసాని పర్యటన

### - ఎమ్మెల్యే తలసాని

**సికింద్రాబాద్** అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. సోమవారం ఆయన అమీర్ పేట లోని బుద్ధానగర్ లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నూతనంగా చేపట్టిన స్ట్రామ్ వాటర్ లైన్ పనులను పరిశీలించారు. స్ట్రామ్ వాటర్ లైన్ నిర్మాణ పనులు సక్రమంగా జరగడం లేదని, లెవెల్స్ ప్రకారం పైప్ లైన్ ఏర్పాటు చేయడం లేదని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వివరించారు. నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే భవిష్యత్ లో తాము ఇబ్బందులకు గురి కావాల్సి ఉంటుందని ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్ట్రామ్ వాటర్ లైన్ పనుల తో డ్రైనేజీ లైన్ కూడా దెబ్బతిన్నదని, మరమ్మతులు చేసేలా చూడాలని కోరారు. అదేవిధంగా తమ కాలనీలో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్ట్రామ్ వాటర్ లైన్ పనుల అనంతరం ఇబ్బందులు తలెత్తకుండా ముందుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా దెబ్బతిన్న డ్రైనేజీ లైన్ మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. స్ట్రామ్ వాటర్, డ్రైనేజీ లైన్ లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసిన తర్వాతనే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యుత్ స్తంభాలు కూడా వెంటనే ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా అభివృద్ధి పనులలో అధికారులకు తమవంతు సహకారం అందించాలని చెప్పారు. తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న విషయం నియోజకవర్గ ప్రజలకు అందరికీ తెలిసిందేనని చెప్పారు.

## అవినీతి పనులకు కేరాఫ్ అడ్రస్

# వంకెల బ్రదర్స్

### - తన తండ్రిని హత్య చేసేందుకు ప్రయత్నిస్తున్నారు
### - ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసాం
### - బద్వేల్ మాజీ జడ్పిటిసి బీరం శిరీష

**బద్వేలు** పేద రైతుల పొట్ట కొట్టి సొసైటీ సొమ్ము తిన్న దొంగలు పోల్ రెడ్డి బ్రదర్స్ అని బద్వేల్ మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బీరం శిరీష ఆరోపించారు సోమవారం బద్వేల్ లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు కోర్టులో స్టే తెచ్చుకుని ఇంతకాలం తప్పించుకున్నారు డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి చొరవతో విచారణ ముందుకెళుతుంటే గగ్గోలు పెడుతున్నారు తప్పే చేయలేదని మాట్లాడుతున్న పెద్దపోలి రెడ్డి విచారణను ఎదుర్కోవడానికి ఎందుకు భయపడుతున్నారు. కోట్ల రూపాయల సొసైటీ సొమ్ము తిన్న ఆధారాలు కళ్ళముందు కనిపిస్తున్నా కక్ష సాధింపు అంటూ బుకాయించడం ఎందుకు..? అరెస్టును జీర్ణించుకోలేని పోలి రెడ్డి మా తండ్రి హత్య కుట్ర చేస్తున్నారు. ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేశాం గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో గోల్మాల్ చేసి గెలిచిన పోలిరెడ్డి బ్రదర్.. ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారు గడిచిన జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి ఏజెంట్ పారాలను కొనుక్కున్న చరిత్ర మీది కాదా..? బద్వేల్ నియోజక వర్గ టీడీపీ నాయకులు కుమ్మక్కై ఇంతకాలం తప్పించుకున్నారు. ఇకపై మీ ఆటలు సాగవు..అక్రమాలు చేసిన పోల్ రెడ్డి బ్రదర్స్ ను వెనకేసుకొస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మా పార్టీ నాయకుల పై విమర్శలు చేస్తున్నారు వీళ్ళు చేసిన అక్రమాలన్నీ సొసైటీ పుస్తకాల్లో నిక్షిప్తమై ఉన్నాయి.రెడ్ బుక్కు రాజ్యాంగం అంటూ గగ్గోలు పెడుతున్న గోవిందరెడ్డి మీ నాయకులు చేసిన అక్రమాలు మీకు తెలియవా..? తప్పు చేసిన ఏ ఒక్కరూ తప్పించుకోలేరు. పోలి రెడ్డి బ్రదర్స్ శిక్ష అనుభవించక తప్పదని ఆమె హెచ్చరించారు

# పోలీసులమని చెప్పినా కాల్పులు జరిపారు

**హైదరాబాద్** ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీపై నమోదయిన ఎఫ్ఐఆర్ కీలక అంశాలు బయటపడ్డాయి. డ్రగ్స్తో పాటు మందు పార్టీ జరిగింది. మద్యం, కొకైన్ కలుపుకొని తాగారు. పదకొండుమందికి పరీక్షలు చేయగా ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. పోలీసులమని చెప్పినా కాల్పులు జరిపారు. రితేష్రెడ్డి రివాల్వర్ స్వాధీనం చేసుకున్నాం. నమిత్ శర్మ కాల్పులు జరిపినట్టు గుర్తించాం.సిమ్లాలో కొకైన్ కొన్నట్టు కౌశిక్ అంగీకరించాడు. రోహిత్రెడ్డి ఆహ్వానం మేరకే పార్టీకి వచ్చారని పోలీసుల ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు.

## లాయర్ల రక్షణ చట్టం కోసం

# ఇందిరా పార్కు వద్ద దీక్ష

**హైదరాబాద్:** న్యాయవాదుల భద్రత కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య ఈ దీక్షకు మద్దతు తెలిపారు. ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైకోర్టు అడ్వకేట్ బి.ఆర్. కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే లాయర్ల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని, వారికి రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యతని నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంజనేయులు గౌడ్ తో పాటు పలువురు హైకోర్టు న్యాయవాదులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## ఒంటిమిట్టలో నిరంతరాయంగా

# అన్నప్రసాదాల వితరణ

### - టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు



**ఒంటిమిట్ట / తిరుపతి, 2026, మార్చి 16.** ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు పంపిణి చేస్తామని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ఒంటిమిట్టలోని పరిపాలనా భవనంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు ఒంటిమిట్టలో శ్రీకోదండ రామస్వామిబ్రహ్మోత్సవాలు ఈనెల 27వ తేదీ నుండి ఏప్రిల్ 5 తేదీ వరకు 9 రోజులు పాటు వైభవంగా నిర్వహిస్తామన్నారు.- రాష్ట్ర విభజన అనంతరం శ్రీరామనవమి ఉత్సవాలు ఒంటిమిట్టలో రాష్ట్ర పండుగ నిర్వహిస్తున్నాం- టిటిడి ఆధ్వర్యంలో 2016 నుంచి శ్రీరామ నవమి ఉత్సవాలు శ్రీ రాముల వారి కళ్యాణం నిర్వహిస్తున్నాం. - 14వ శతాబ్దంలో ఆలయ నిర్మాణం ప్రారంభమై 17వ శతాబ్దంలో ముగిసిందని శాసనాలు చెబుతున్నాయి- క్రీ. శ 1356లో బుక్కరాయలు ఈ ఆలయాన్ని నిర్మాణం ప్రారంభించారు- విజయనగర రాజులు అంతరాలయము ,రంగ మండపం ,మహా ప్రాంగణం గోపురం నిర్మించారు ఏప్రిల్ 1 తేదీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు - రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు- శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసేభక్తులకు ఉచితంగా రూ. 50 విలువగల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అందిస్తాం.- భక్తులకు అన్నప్రసాదాలు త్రాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేస్తాం - జిల్లా అధికారులు, టిటిడి సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేస్తున్నాం. - శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రపంచవ్యాప్తంగా వీక్షించడానికి ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందిస్తాం.- రూ. 4 కోట్ల రూపాయలతో విద్యుత్ దీపాలంకరణ ఎల్ఈడి , పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు- రూ. 20. 17 కోట్లతో 108 అడుగుల జాంబవంతుడు విగ్రహం నిర్మించేలా చర్యలు చేపడుతున్నాం- మాస్టర్ ప్లాన్ లో భాగంలో 37 కోట్లతో 100 గదులు నిర్మిస్తున్నాం- ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఈరోజు నుంచి ఒంటిమిట్టలో భక్తులకు మూడు పూటలా అన్నప్రసాదాలు అందిస్తున్నాం. అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని ప్రారంభించిన టిటిడి ఛైర్మెన్ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామాలయానికి ఎదురుగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు. గత ఏడాది శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా ఒంటిమిట్టకు విచ్చేసే భక్తులకు అన్నప్రసాదాలను నిరంతరంగా అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూచనల మేరకు అన్నప్రసాద కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. భక్తులకు అన్నప్రసాదాలను అందించేందుకు జర్మన్ షెడ్ ను ఏర్పాటు చేశారు. అందులో భక్తులు కూర్చుని అన్నప్రసాదాలు స్వీకరించేలా ఏర్పాట్లు చేశారు.ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారిని దర్శించుకున్న టిటిడి ఛైర్మెన్అంతకుముందు శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో స్వామివారిని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు దర్శించుకున్నారు. ఆలయం వద్దకు రాగానే ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం టిటిడి ఛైర్మెన్ కు తీర్థప్రసాదాలను అందించారు.కల్యాణ వేదికను పరిశీలించిన టిటిడి ఛైర్మెన్ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను టిటిడి ఛైర్మెన్ పరిశీలించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. కల్యాణ వేదిక ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా, అన్నప్రసాదాల పంపిణీ, కల్యాణాన్ని భక్తులు ఆనందంగా వీక్షించేలా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.

# నా భర్త నాకు కావాలి....

### - భర్త కోసం భార్య పోరాటం.

**తాడేపల్లి** కుంచనపల్లిలోని భర్త నివాసం ముందు కుటుంబ సభ్యులతో కలసి భార్య నిరసన కు దిగింది. కాపురానికి తీసుకువెళ్లాలని భర్త ఇంటి ముందు ధర్నా చేసింది. కృష్ణా జిల్లా పామర్రుకు చెందిన చైతన్య అనే యువతితో గుంటూరు జిల్లా మందడంకు చెందిన యర్రంనేనీ విజయ్ తో 2017లో వివాహం జరిగింది. ప్రెగ్నెన్సీ రావడంతో తనకు ఇష్టం లేని పెళ్లి చేశారంటూ... పెళ్లి అయిన 8 నెలలకే భార్య చైతన్యను భర్త విజయ్ వదిలేసాడు. భర్త కోసం 8 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న తనకు అత్తమామలు న్యాయం చేయడం లేదని భార్య ఆవేదన చెందుతోంది. తమకు పుట్టిన బిడ్డకు న్యాయం చేయాలని భర్త ఇంటి ముందు ధర్నా కు దిగింది. భార్యను కాపురానికి తీసుకువెళ్లాలని న్యాయస్థానం నుంచి ఆర్డర్ వచ్చిన కోర్టు ఆర్డర్ ను భర్త, అత్తమామలు పట్టించు కోవడంలేదని అంటోంది. వేరే మహిళతో సహజీవనం చేస్తూ తనని , బిడ్డని పట్టించుకోవడం లేదని ఆరోపించింది.

# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ

**విజయవాడ,** ఏపీ రాజధాని అమరావతిలో ఒక మహోన్నతమైన ఘట్టం ఆవిష్కృతమైంది. తెలుగు జాతి ఆత్మగౌరవానికి, ప్రాణత్యాగానికి నిలువుటద్దంగా నిలిచిన అమరజీవి పొట్టి శ్రీరాముల 125వ జయంతి సందర్భంగా తుళ్లూరు సమీపంలోని శాఖమూరు పార్కు సమీపంలో 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని సరిగ్గా 58 అడుగుల ఎత్తులో రూపొందించడం విశేషం.

ఈ వేడుకలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, టీజీ భరత్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.సుమారు 6.8 ఎకరాల విస్తీర్ణంలో రూ.150 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఈ 'స్మృతివనం'లో కేవలం విగ్రహమే కాకుండా, ఒక మ్యూజియం, ఆడిటోరియం, ఫొటో గ్యాలరీని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పొట్టి శ్రీరాముల త్యాగ ఫలమే నేటి ఆంధ్ర రాష్ట్రమని, ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

# "కళారత్న నేషనల్ అవార్డ్" అందుకున్న నక్క పోచ రాజయ్య ( నక్క రాజు)

- బహుజన సాహితీ వేత్తలను గుర్తించడమే మన బి.ఎస్.ఎ. లక్ష్యం
- సౌత్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ
- తెలంగాణ అమర వీరుల త్యాగాలను చాటి చెప్పిన డా.దరువు ఎల్లన్న



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన నక్క పోచ రాజయ్య (నక్క రాజు) ఆదివారం సాయంత్రం తిరుపతి లోని జి.ఎస్.కె.ఆర్. భవన్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా "కళారత్న నేషనల్ అవార్డ్" అందుకున్నారు.బహుజన జాతీయవాది మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతి సందర్భంగా తిరుపతిలో 18వ జాతీయ స్థాయి సాహితీ వేత్తల సదస్సు, అవార్డుల ప్రధానోత్సవ సభను బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.దాదాపు గత రెండు దశాబ్దాలుగా నక్క పోచ రాజయ్య (నక్క రాజు)చేస్తున్న కళా ప్రదర్శనలు, ఆధ్యాత్మిక, ఉద్యమ కళా ప్రదర్శనలు, 24 గంటల నిర్విరామ గాన స్వరాభిషేకం, తెలంగాణ ఉద్యమ కారునిగా అందించిన ఉద్యమ కార్యక్రమాలు, నేటికీ సమాజ హితం కోసం ఆయన చేస్తున్న ప్రజా అవగాహన కార్యక్రమాలను, సదస్సులను, యువత గంజాయి, డ్రగ్స్ లకు అలవాటు పడుతున్న నేపథ్యంలో వాటి నివారణ కోసం సదస్సులు, మహిళలకు, బాలికలకు భరోసా లాంటి కార్యక్రమాలను నిర్వహించడం లాంటి అతని గొప్ప కలలను గుర్తించి ఈ "కళారత్న నేషనల్ అవార్డ్" అందించడం జరిగిందని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుడుచ్చేరి తదితర రాష్ట్రాల డెలిగెట్స్ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధులు, పలువురు ప్రముఖులతో పాటు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటి మెంబర్ డా.దరువు ఎల్లన్న, తెలంగాణ రాష్ట్ర కో - ఆర్డినేటర్ విష్ణు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కనుకుట్ల విజయ కుమార్,ప్రముఖ అంబేద్కరిస్ట్ ఉద్యమ నాయకులు మామిడిపల్లి బాపన్న, ప్రముఖ రచయిత, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.డి.వెంకమ్మ, కేరళ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కళారాణి, తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి రాజేషన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఎన్. వర ప్రసాద్ లతో పాటు వివిధ రాష్ట్రాల, జిల్లాల బాధ్యులు, జాతీయ అవార్డుల సెలెక్షన్ కమిటి సభ్యుడైన సేవా రత్న అవార్డు గ్రహీత, ప్రముఖ ఉద్యమ కారులు చుక్క గంగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్లో తీరనున్న గ్యాస్ కష్టాలు

- ఖతార్ నుంచి భారత్కు చేరుకున్న శివాలిక్ నౌక

**ముంబాయి** ఇరాన్ హర్మూజ్ జలసంధి దాటి గుజరాత్లోని ముంద్రా పోర్టుకు శివాలిక్ నౌక చేరుకుంది. షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యాజమాన్యంలోని ఎల్పీజీ ట్యాంకర్ నౌక శివాలిక్లో సుమారు 40 నుంచి 46 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ ఖతార్లోని రాస్ లఫాన్ ఓడరేవు నుండి శివాలిక్ బయలుదేరింది. హర్మూజ్ జలసంధి నుంచి ప్రయాణం చేసింది. సోమవారం నాడు గుజరాత్ రాష్ట్రం కచ్ జిల్లాలోని ముంద్రా ఓడరేవుకు చేరుకుంది. రాస్ లఫాన్ నుండి బయలుదేరిన మరో నౌక నందా దేవి ఇప్పటికే గుజరాత్ తీరానికి దూరంగా ఉంది. మంగళవారం ఉదయం 6:30 గంటలకు గుజరాత్లోని కాండ్లా ఓడరేవుకు చేరుకుంటుందని అంచనా. ఈ రెండు నౌకలు కలిపి తీసుకున్న వస్తున్న ఎల్పీజీ గ్యాస్ 92,700 మెట్రిక్ టన్నులు.

## ఉప్పల్ కానిస్టేబుల్ హత్య కేసు

- ఇద్దరు నిందితుల అరెస్టు

**ఉప్పల్** చిలకనగర్ హత్య కేసును 8 గంటల్లో ఉప్పల్ పోలీసులు ఛేదించారు. ఉప్పల్ లోని డీసీపీ కార్యాలయంలో డీసీపీ సురేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం రాత్రి 8 సమయంలో 100 కాల్ ద్వారా సమాచారం వచ్చింది. చిలకనగర్ ప్రాంతంలో పారువుల సుధీర్ కుమార్ను కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం వచ్చింది. సుధీర్ కుమార్ ను హత్య చేసిన ప్రధాన నిందితుడు బనోతు సంతోష్ లు 7సంవత్సరాలుగా స్నేహితులు. వీరి మధ్య మూడు రోజుల క్రితం నుండి విభేదాలు ఏర్పడ్డాయని అన్నారు.మార్చి 15న సాయంత్రం సమయంలో సంతోష్ తన స్నేహితుడు పొడిశెట్టి తరుణ్తో కలిసి సుధీర్ కుమార్ను చిలకనగర్ గ్రౌండ్ వద్దకు పిలిచారు. సుధీర్ తన స్నేహితుడు ఇమ్రాన్ ఖాన్తో కలిసి అక్కడికి వెళ్లిన తర్వాత ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ సమయంలో సంతోష్ కత్తితో సుధీర్పై దాడి చేయాగా, సంతోష్ పారిపోవడానికి తరుణ్ తోడయ్యాడు. సుధీర్ అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ సంతోష్ వెంబడించి పలుమార్లు కత్తితో పొడవడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. కేసు నమోదు చేసిన ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి, కేవలం 8 గంటల్లోనే ప్రధాన నిందితుడు బనోతు సంతోష్, అతని సహచరుడు పొడిశెట్టి తరుణ్ను అదుపులోకి తీసుకున్నాము. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, రెండు మొబైల్ ఫోన్లు, ఒక యాక్టివా మోటార్ సైకిల్, వారి దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని అన్నారు.

## బడంగ్ పేట్ మునిసిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**రంగారెడ్డి** బడంగ్పేట్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. ఏసీబీ హైదరాబాద్ రేంజ్ టు డీఎస్పీ గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సర్ప్రైజ్ చెకింగ్ జరిగింది. శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలపై దాడులు జరిపారు. ఏసీబీ అధికారులు కార్యాలయంలో సోదాలు చేపట్టారు.

## ఎంఈవో కార్యాలయం ముందు ధర్నా

**కూకట్ పల్లి** కూకట్ పల్లి ఎంఈఓ కార్యాలయం ఎదుట టిపివైఎఫ్, యుఎస్ఎఫ్ఐ నేతలు ధర్నా కు దిగారు. న్యూ ఏరా హై స్కూల్ విద్యాశాఖ అధికారితో కలిసి కుమ్మక్కయ్యారంటూ ఆరోపించారు. న్యూ ఎరా స్కూల్ ర్యాంకుల కోసం సెల్ఫ్ సెంటర్లు వేయించుకున్నారని టిపివైఎఫ్, యుఎస్ఎఫ్ఐ ధర్నా చేసారు. మేడ్చల్ జిల్లా డీఈవో, ఎంఈఓ లంచాలు తీసుకుంటూన్నారని టిపివైఎఫ్, యుఎస్ఎఫ్ఐ నినాదాలు చేసారు. ఏరా హైస్కూల్ పరీక్ష కేంద్రాన్ని మార్చాలని డిమాండ్ చేసారు. ఈ తప్పిదానికి పాల్పడిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## పెండింగ్ బిల్లులకోసం అసెంబ్లీ ముట్టడి

- మాజీ సర్పంచుల అరెస్టు

**హైదరాబాద్** సర్పంచుల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచుల సంఘం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ర్యాలీగా వచ్చిన మాజీ సర్పంచ్లను నాంపల్లి గాంధీభవన్ వద్ద పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తమ సొంత డబ్బులతో మాజీ సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేసిన నిధులను తక్షణమే మంజూరు చేయాలని జేఏసీ చైర్మన్ సుర్వి యాదయ్యగౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు... మాజీ సర్పంచులకు బిల్లులు చెల్లించే విధంగా పంచాయతీ సెక్రటరీలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. 2019 నుంచి 2024 వరకు గ్రామాలలో మాజీ సర్పంచులు వడ్డీలకు అప్పులు తెచ్చి గ్రామాలలో అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా జీవో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## మేడ్చల్ జిల్లాలో తాగునీటి సమస్యపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

**మేడ్చల్** జీహెచ్ఎంసీ పరిధిలోని 297, 298 డివిజన్లలో మేడ్చల్, పూడూరు, కిష్టాపూర్ ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు సరైన పరిష్కారం చూపలేదని మండిపడ్డారు.గత తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు తాగునీరు ఎప్పుడూ అందుబాటులో ఉండేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటినుంచి పట్టణ ప్రజలకు నీటి సమస్యలు మొదలయ్యాయి అన్నారు. పట్టణ చుట్టుపక్కల గ్రామాల్లో అవసరానికి మించి నీటి సరఫరా జరుగుతుంది కేవలం మేడ్చల్ పట్టణానికే ఈ సమస్య ఎందుకు వొస్తుంది అని ప్రశ్నించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఖాళీ బిందెలతో పాదయాత్రగా వచ్చి అసెంబ్లీని ముట్టడిస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

## పెట్రోల్ పంపుల్లో నో స్టాక్

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని పెట్రోల్ పంపులు

**ఇబ్రహీంపట్నం:** పెట్రోల్ పంపుల్లో నో స్టాక్ బోర్డులు పెట్టడంతో వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని పెట్రోల్ పంపుల్లో సోమవారం స్టాక్ లేకపోవడంతో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇబ్రహీంపట్నంలో మొత్తం 10 పెట్రోల్ పంపుల్లో మొత్తం నా స్టాక్ బోర్డులు పెట్టి బంద్ చేశారు.వాహనదారులు వివిధ పనులపై వెళ్లేవారు పెట్రోల్ డీజిల్ లేక ఇబ్బందులకు గురైతున్నారు. పెట్రోల్, డీజిల్ కు ఎలాంటి కొరత లేదని అధికారులు చెప్తున్నప్పటికి పెట్రోల్ పంపుల్లోస్టాక్ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఇది పరీక్షా కేంద్రమా...

**కడప,** కడప జిల్లా బి. కోడూరు మండలంలోని పదో తరగతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులు నిశ్శబ్దంగా పరీక్ష రాస్తున్నారు. ఆ సమయంలో గదిలో ఉన్నట్టుండి వింత శబ్దాలు రావడంతో విద్యార్థులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. గమనించగా.. ఒక పెద్ద పాము గదిలోకి ప్రవేశించినట్లు గుర్తించారు. దీంతో విద్యార్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురై, ప్రాణభయంతో పరీక్షా పత్రాలను వదిలేసి గది బయటకు పరుగులు తీశారు.విద్యార్థుల అరుపులతో పరీక్షా కేంద్రం వద్ద గందరగోళం నెలకొంది. వెంటనే స్పందించిన అక్కడి సిబ్బంది ఆ పామును పట్టుకుని చంపివేయడంతో ముప్పు తప్పింది. అనంతరం విద్యార్థులు కాస్త తేరుకుని, మళ్ళీ పరీక్షా గదిలోకి వెళ్లి మిగిలిన పరీక్షను పూర్తి చేశారు. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని, ఇలాంటి సమయంలో పాములు రావడం వల్ల పిల్లలు మానసిక ఆందోళనకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.పరీక్షా కేంద్రాలను, వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని తల్లిదండ్రులు ప్రశ్నించారు. చదివిందంతా మర్చిపోయేలా ఇలాంటి భయానక సంఘటనలు జరగడం వల్ల విద్యార్థులు పరీక్షలు సరిగ్గా రాసే అవకాశం ఉండదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా విద్యాశాఖ అధికారులు స్పందించి, పరీక్షా కేంద్రాల వద్ద ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పకడ్బందీగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**మైలవరం** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గవ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా ప్రారంభమయ్యాయి.

సోమవారం ఉదయం 9:30 గంటలకు పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించగా, అనంతరం అధికారికంగా పరీక్షలు ప్రారంభమయ్యాయి.ఈ నెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్లు, రూమ్ అలాట్‌మెంట్లను సరిచూసుకున్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను పరీక్షా కేంద్రాల వద్ద దించి, రూమ్ నంబర్లు చూసుకోవడంలో సహాయపడుతూ కనిపించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మైలవరం నియోజకవర్గవ్యాప్తంగా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

## రాజధానిలో హెచ్వోడి టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం

**అమరావతి**మంత్రి నారాయణ మాట్లాడుతూ అమరావతిలో జీఏడీ,హెచ్ ఓడీ లకు మొత్తం 5 టవర్లు డయాగ్రిడ్ టెక్నాలజీతో నిర్మిస్తున్నాం. జీఏడీ టవర్ మొత్తం 47 అంతస్తులతో మిగిలిన టవర్లు 40 అంతస్తులతో నిర్మిస్తున్నాం.

మొత్తం 53 లక్షల చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో 5 టవర్లు నిర్మాణం చేస్తున్నామని అన్నారు.అధికార యంత్రాంగం మొత్తం ఒకేచోట ఉండేలా టవర్ల నిర్మాణం ప్లాన్ చేసాం. ప్రజలకు ఏ అవసరం ఉన్నా ఒకేచోట అన్ని కార్యాలయాలు ఉండేలా డిజైన్ చేశాం. 2028 అక్టోబర్ నాటికి అన్ని టవర్ల నిర్మాణం పూర్తి చేస్తాం. ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. ట్రంక్ రోడ్లు,లేఅవుట్ రోడ్లతో పాటు ప్రయివేట్ సంస్థల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి. రైతులకు మాట ఇచ్చిన విధంగా అమరావతి రాజధాని నిర్మిస్తామని అన్నారు.

## పాల్వంచలో ఇఫ్తార్ విందుకు ఎంపి వద్దిరాజు హాజరు

**పాల్వంచ** పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పాల్వంచ నటరాజ్ చౌరస్తా వద్ద ఉన్న జామామసీద్ లో ఏర్పాటు చేసిన ఈ విందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్ర,వనమా రాఘవలను స్థానిక ముస్లిం మత పెద్దలు పూలమాలలు శాలువాలతో సత్కరించారు.బీఆర్ఎస్ నాయకుడు మల్లెల రవిచంద్ర,ఆయన సతీమణి,37వ డివిజన్ కార్పోరేటర్ స్వప్నకుమారిల ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ విందుకు సుమారు 1,000 మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు.

## పదోతరగతి పరీక్షలు ప్రారంభం

**చిత్తూరు జిల్లా** పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్న పోలీసులుచిత్తూరు జిల్లాలో ఇవాళ నుండి వచ్చే నెల ఏప్రిల్ 1 తేదీ వరకు పదో తరగతి (ఞాఅ) పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతున్నాయి. పరీక్షలు పకడ్బందీగా, పారదర్శకంగా, ఎటువంటి కాపీయింగ్ కి అస్కారం లేకుండా నిర్వహించేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

చిత్తూరు జిల్లాలో మొత్తం 129 మంది చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్, 1,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. 12 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి, 6 ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌తో నిఘా పెట్టారు.

విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 10 నిమిషాల ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తారు. దాని తరువాత అనుమతి ఉండదు. విద్యాశాఖ పోలీసుల సమన్వయం తో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు ప్రారంభం అయ్యాయి.

## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి,** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మార్చి 19వ తేదీ ఉగాది ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది.

ఇందులో భాగంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. తరువాత ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామివారి సన్నిధి, శ్రీ పార్థసారథి స్వామివారి సన్నిధి, శ్రీ ఆండాల్ అమ్మవారు, శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి, శ్రీ పుండరికవల్లీ ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం ఉదయం 9.30 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

## మెడికల్ కాలేజీలో భారీ అగ్ని ప్రమాదం

**కటక్** కటక్లోని ఎస్సీబీ మెడికల్ కాలేజ్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ట్రామాకేర్ విభాగంలో మంటలు చెలరేగి, పది మంది మృతి చెందారు. ప్రమాదంలో మరో 11 మందికి గాయాలు అయ్యాయి. సిబ్బంది రోగులను రక్షించి ఇతర వార్డులకు తరలించారు. దట్టమైన పొగతో 23 మంది సిబ్బంది అస్వస్థతకు గురయ్యారు. ప్రమాదంపై ఒడిశా సీఎం మోహన్ చరణ్గ్రాఖంతి వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను సీఎం పరామర్శించారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు సీఎం ఆదేశించారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్డీపీవో



**చిత్తూరు** 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పట్టణములోని పలు స్కూళ్ళ పరీక్షా కేంద్రాలను చిత్తూరు ఎస్డీపివో టి.సాయినాథ్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. జిల్లా అధికారులు జిల్లా అంతటా పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. సోమవారం నుండి 10వ తరగతి వారికి పరీక్షలు మొదలైన సందర్భంగా చిత్తూరు ఎస్డీపీవో పట్టణములోని శ్రీచైతన్య, నారాయణ, లిటిల్ ఫ్లవర్ మరియు గిరింపేట లోని మునిసిపల్ హై స్కూల్స్ ల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా హాల్లు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. టి. సాయినాథ్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ తరఫున పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేకంగా పోలీసులు పర్యవేక్షణ కొనసాగిస్తారని చెప్పారు.

## మొబైల్ ఫోన్ దుకాణాలపై విజిలెన్స్ దాడులు



**ఏలూరు** ఏలూరు నగరంలో మరోసారి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మొబైల్ యాక్సెసరీస్ దుకాణాలపై సోమవారం దాడులు నిర్వహించారు.ఏలూరు ఆర్ ఆర్ పేట లోని మహదేవ్ మొబైల్స్ లో ఒరిజినల్ పేరుతో డూప్లికేట్ అమ్ముతున్నారు అన్న సమాచారంతో ఆ దుకాణంలో ప్రస్తుతం తనిఖీలు నిర్వహిస్తున్నారు. సెల్ ఫోన్ యాక్సెసరీస్ కు సంబంధించిన బిల్లులను ఒరిజినల్ సామాగ్రి వివరాలను వారు సేకరిస్తున్నారు తనిఖీలు కొనసాగుతున్నాయి

అక్షరగళం



# నమో నమో నారాయణే..



ప్రసిద్ధ దేవాలయాలు, నేలమాళిగలు, నిధి నిక్షేపాలు.. తదితర అంశాల మేళవింపుగా రూపొందుతున్న పానిండియా మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ 'నాగబంధం'. విరాట్‌కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి కిశోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మాతలు. నిర్మాణ దశలో ఉన్న ఈ సినిమా వేసవిలో విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా 'నమోరే.. నమో నమోరే.. నమో నమో నారాయణే..' అంటూ సాగే భక్తిరసాత్మక గీతాన్ని మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. ఆధ్యాత్మికత, కళాత్మకత ప్రతిబింబించేలా ఈ పాట రూపొందింది. విష్ణుదేవుని స్తుతిగా తయారైన ఈ గీతాన్ని శ్రీహర్ష ఈమని రాయగా, జునైద్‌కుమార్, అభే స్వరపరిచారు. సింధూజా శ్రీనివాసన్, ఐశ్వర్య దారూరి ఆలపించారు. గణేశ్ ఆచార్య, శ్రేష్టి వర్మ కొరియోగ్రఫీ అందించారు.

రెండువేలమంది నర్తకీమణులు ఈ పాటలో భాగమయ్యారు. నభా నటేష్, దక్ష నగార్కర్ హావభావాలు, నాట్యవిన్యాసాలు పాటకు ఆకర్షణగా నిలిచాయి. తిరువనంతపురం పద్మనాభస్వామి ఆలయాన్ని తలపించేలా కళాదర్శకుడు అశోక్‌కుమార్ వేసిన సెట్ పాటకు నిండుదనాన్ని తెచ్చింది. ఈ చిత్రానికి నిర్మాణం: NIK స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్.

# కొత్తింట్లో చేరిన 'దంగల్' నటి

'దంగల్', 'మిసెస్' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి సాన్యా మల్హోత్రా తన సొంతింటి కలను నెరవేర్చుకున్నారు. ముంబైలో కొనుగోలు చేసిన కొత్త ఇంట్లో ఆమె శనివారం గృహప్రవేశ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో సాన్యా గులాబీ రంగు చీరలో, వెండి ఆభరణాలతో సంప్రదాయబద్ధంగా కనిపించారు. ఆమె తల్లిదండ్రులు, సన్నిహితులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాన్యా ఓ భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. "సంవత్సరాల కలలు, కృషి, ఎదుగుదల ఫలితమే ఈ ఇల్లు. ఓర్పు, నమ్మకం యొక్క ఫలం ఎంత అందంగా ఉంటుందో ఈ ఇంటి ప్రతీ గోడ నాకు గుర్తుచేస్తుంది. నా ఈ ప్రయాణంలో నా కుటుంబం, స్నేహితుల నమ్మకమే నాకు అతిపెద్ద బలం. ఇది కేవలం ఇల్లు కాదు, నా ప్రయాణంలో ఒక చిన్న భాగం" అని ఆమె పేర్కొన్నారు. ఇక సాన్యా సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'బందర్' చిత్రంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆమె తొలిసారిగా నటుడు బాబీ డియోల్‌తో స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా 2025 టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైంది. మే 22న ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. దీంతో పాటు, రాజ్‌కుమార్ రావు సరసన 'టోస్టర్' అనే మరో కామెడీ చిత్రంలో కూడా ఆమె నటిస్తున్నారు.





# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సినీ నటి పూర్ణ

టాలీవుడ్ నటి, 'ఢీ' ఫేమ్ పూర్ణ (షామ్నా ఖాసిమ్) తన అభిమానులతో ఒక సంతోషకరమైన వార్తను పంచుకున్నారు. ఆమె రెండోసారి తల్లి అయ్యారు. ఈ ఉదయం 4.25 గంటలకు ఒక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు సోషల్ మీడియా వేదికగా ఆమె ప్రకటించారు. తన జీవితంలోకి వచ్చిన ఈ చిన్నారి అపురూపమైన కానుక అని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా డెలివరీ సాఫీగా జరిగినందుకు దేవుడికి, ఆసుపత్రి సిబ్బందికి పూర్ణ తన కృతజ్ఞతలు తెలిపారు. పూర్ణకు 2022లో దుబాయ్ వ్యాపారవేత్త షానిద్ ఆసిఫ్ అలీతో వివాహం జరిగింది. వీరికి 2023లో బాబు హమ్దాన్ జన్మించాడు. ఇప్పుడు మరోసారి తల్లి అయినట్టు పూర్ణ తీపి కబురు అందించారు. ఈ సందర్భంగా సినీ తారలు, అభిమానులు పూర్ణ దంపతులకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలుపుతున్నారు.

# తనకు నటన రాదని చెప్పాను





తండ్రి అంచనాలను తల్లకిందులు చేయడమే కాకుండా, తండ్రికి కావాల్సినంత పుత్రికోత్సాహాన్ని కూడా అందించింది మలయాళ మందారం కల్యాణి ప్రియదర్శన్. మలయాళ దిగ్గర్శకుడు ప్రియదర్శన్ గారాలపట్టి అయిన కల్యాణికి, అసలు యాక్ట్రస్ అవ్వాలనే ఆలోచనే లేదట. ఆర్కిటెక్ట్ కావాలనేది ఆమె డ్రీమ్ అట. అయితే.. అనుకోకుండా నటిగా మారింది. అంతేకాదు, తానే ప్రధాన పాత్రగా రూపొందిన లేడీ ఓరియెంటెడ్ థ్రిల్లర్ 'కొత్త లోక'తో బాక్సాఫీస్ వద్ద సన్సేషన్ క్రియేట్ చేసి, దాదాపు 300కోట్ల వసూళ్లను కొల్లగొట్టింది. దక్షిణాదిన ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమాకు ఈ స్థాయిలో వసూళ్లు రావడం ఓ రికార్డ్. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. కల్యాణి నటిగా మారింది తెలుగు సినిమాతోనే. అది ఎలా జరిగిందో ప్రియదర్శన్ చెబుతూ 'కల్యాణి సినిమాల్లో రాణిస్తుందని నేనస్సలు అనుకోలేదు. సెట్స్‌కి రావడానికి కూడా తను ఇష్టపడేది కాదు. కేరళంలో పెరగకపోవడంతో తనకు మలయాళం కూడా సరిగ్గా రాదు.

ఆర్కిటెక్ట్ కావడం ఆమె గోల్. అయితే.. ఓ రోజు అక్కినేని నాగార్జున నాకు కాల్ చేశారు. తన కుమారుడు అఖిల్ హీరోగా రూపొందుతున్న 'హలో' సినిమాలో హీరోయిన్‌గా కల్యాణిని అడిగారు. తనకు నటన రాదని కరాఖండీగా చెప్పేశాను. అయితే.. కల్యాణి మాత్రం చేస్తానంది. 'ఒక్కసారి ట్రై చేస్తా నాన్నా.. పోయేదేముంది.. కుదరకపోతే ఆర్కిటెక్ట్‌గా నా ప్రయత్నాలు నాకెలాగూ ఉన్నాయికదా..' అని నచ్చజెప్పింది. దాంతో తప్పక ఒప్పుకున్నా. కానీ నా అంచనాలు తారుమారు చేస్తూ పెద్ద స్టార్‌గా ఎదిగింది. ఈ విషయంలో నా కూతుర్ని చూస్తుంటే గర్వంగా ఉంటుంది' అన్నారు ప్రియదర్శన్.

## ఉత్కంఠభరితంగా

# సుయోధన

'ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. కథలోని సుయోధన క్యారెక్టర్ కోసం మేమంతా ఏకగ్రీవంగా అనుకున్న పేరు సాయికుమార్. ఒక మనిషి సుయోధన, దుర్యోధన అని ఎందుకు పిలవబడతాడు అనేదే ఈ కథలో ఆసక్తికరమైన పాయింట్' అని హీరో ప్రియదర్శి అన్నారు. ఆయన నటించిన సైకలాజికల్ థ్రిల్లర్ 'సుయోధన'. ధ్రిషిక చందర్ కథానాయిక. సాయికుమార్, ప్రేమ కీలక పాత్రధారులు. వైఎస్ మాధవరెడ్డి దర్శకుడు. బోసుబాబు నిడుమోలు నిర్మాత.(నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో ప్రియదర్శి మాట్లాడారు. ఇదొక విభిన్నమైన కాన్సెప్టని దర్శకుడు వైఎస్ మాధవరెడ్డి చెప్పారు. ఈ సినిమాలో నటించిన తమకే ఈ సినిమా చూస్తున్నప్పుడు నెక్ట్స్ ఏంటి అనే క్యూరియాసిటీ కలిగిందని సాయికుమార్ నమ్మకంగా చెప్పారు. ఇంకా చిత్ర బృందమంతా మాట్లాడారు.



# ప్రేమలోని ఆంతర్యాన్ని తెలిపేలా



'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో నిర్మాతగా తన అభిరుచిని చాటిన నిహారిక కొణిదెల.. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిర్మించిన చిత్రం 'రాకాస'. సంగీత్‌శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. మానసశర్మ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 3న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఈ సినిమా నుంచి 'పదే పదే..' అంటూ సాగే పాటని హైదరాబాద్‌లోని సెయింట్ పీటర్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో విద్యార్థుల సమక్షంలో రిలీజ్ చేశారు. ప్రేమకై ప్రాధేయపడకూడదని, మనమే ప్రేమలా మారిపోవాలని, అదే ఈ పాటలోని ఆంతర్యమని నిహారిక చెప్పారు. ఇంకా సంగీత్ శోభన్, నయన్ సారిక, సంగీత దర్శకుడు అనుదీప్ దేవ్ కూడా మాట్లాడారు.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154